www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

సోమవారం, 20.05.2024, హైదరాబాద్ | తెలుగు దిన పత్రిక | సంపుటి: 2, సంచిక: 219




## వరల్డ్ క్లాస్ మౌలిక వసతులతో హైదరాబాద్ అభివృద్ధి

- సుస్థిరమైన విధానాలతో తీర్చిదిద్దేలా ప్రభుత్వ ప్రణాళికలు
- తెలంగాణకు ప్రత్యేక వన్నె తీసుకువస్తున్న ఐజీబీసీ ఆలోచనలు
- రాష్ట్రాన్ని పర్యావరణహితంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం
- ఐజీబీసీ గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, వెంకట్ రెడ్డి

వివరాలు రియల్ టాక్ 3&4లో

# కేబినెట్ భేటీకి ఈసీ ఓకే

- షరతులతో అనుమతి
- జూన్ 4 లోపు చేయాల్సిన అత్యవసర విషయాలే చర్చించాలని నిబంధన
- విభజన సమస్యలపై చర్చించే చాన్స్






**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. అయితే షరతులు వర్తిస్తాయని తెలిపింది. జూన్ 4వ తేదీలోపు చేయాల్సిన అత్యవసర విషయాలపైనే చర్చించాలని షరతు విధించింది. రైతు రుణమాఫీ, ఉమ్మడి రాజధాని అంశాలపై చర్చించకూడదని స్పష్టం చేసింది. అదే విధంగా ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు భేటీలో పాల్గొనకూడదని తేల్చిచెప్పింది. శనివారం జరగాల్సిన రాష్ట్ర కేబినెట్ భేటీ వాయిదాపడిన విషయం తెలిసిందే. శనివారం నిర్వహించాలనుకున్నప్పటికీ ఎన్నికల కమిషన్ అనుమతి రానందున క్యాబినెట్ భేటీని వాయిదా వేస్తున్నట్టు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతించాలని ఎన్నికల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. శనివారం సాయంత్రం 7 గంటల వరకు ఈసీ అనుమతి కోసం వేచి చూశామని, అనుమతి రాకపోవడంతో సమావేశం కాలేకపోయినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈసీ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నామని, సోమవారం నాటికి అనుమతి రాకపోతే ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని యోచిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఒకవేళ అనుమతి వచ్చి ఉంటే, రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వానకాలం పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని ఎజెండా సిద్ధం చేసినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈసీ అనుమతి లేకపోవడంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణతోపాటు రాష్ట్ర విభజన జరిగి పదేండ్లు పూర్తి కావడంతో ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలను క్యాబినెట్ భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. క్యాబినేట్ భేటీ వాయిదా పడటంతో ఇవేవీ చర్చించలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే క్యాబినెట్ భేటీ జరపాలని సీఎం నిర్ణయించారు.

# నేటి నుంచి టెట్ పరీక్షలు

- జూన్ 2 వరకు నిర్వహణ
- పది రోజుల పాటు పరీక్షలు
- రెండు సెషన్లలో ఎగ్జామ్స్
- తొలిసారి ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహణ
- పరీక్షకు అధికారుల ఏర్పాట్లు



**విశాల భారతి,స్టేట్ బ్యూరో :**
టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్)కు సర్వం సిద్ధమైంది. సోమవారం నుంచి పరీక్ష మొదలుకానుంది. జూన్ 2వ తేదీ వరకు ఎగ్జామ్ కొనసాగనుంది. మొత్తం పదిరోజుల పాటు పరీక్ష జరగనుండగా రెండు సెషన్లలో ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11:30 వరకు జరగనుంది. సెకండ్ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 వరకు మిగతా 2లో

# ఆప్ ఎదుగుదలపై మోదీ ఆందోళన

- భయంతోనే ఆపరేషన్ ఝూడు ప్రారంభం
- ఆప్ అంతం చేయాడమే బీజేపీ లక్ష్యం
- రానున్న రోజుల్లో ఆప్ నేతలను అరెస్ట్ చేస్తారు
- ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి
- తమ నేతల అరెస్టులకు నిరసనగా బీజేపీ కార్యాలయం వద్ద నిరసన
- అడ్డుకున్న పోలీసులు
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీకి ఆప్ భవిష్యత్తులో సవాలుగా మారుతుందన్న భయంతోనే 'ఆపరేషన్ ఝూడు'ను ప్రారంభించిందని అన్నారు. ఆప్ నేతల అరెస్టులకు నిరసనగా బీజేపీ కార్యాలయం వద్ద నిరసనకు ముందు తమ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు "ఆప్ ఎదుగుదలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన చెందుతున్నారు. పార్టీ చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ఆప్ను అణిచివేసేందుకే ఆపరేషన్ ఝూడును బీజేపీ ప్రారంభించింది. రానున్న కాలంలో ఆప్ నేతలను అరెస్ట్ చేస్తారు. బీజేపీకి ఆప్ పెద్ద సవాల్గా మారుకుండా ఉండేందుకు భవిష్యత్తులో మా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తారు. పార్టీ కార్యాలయాన్ని మూసి వేసి వీధుల్లోకి తీసుకొస్తారు. ముమ్ముందు మనకు పెద్ద సవాళ్లు ఉంటాయి. వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి" అంటూ కేజ్రీవాల్ ప్రసంగించారు.

**అడ్డుకున్న పోలీసులు!**
మరోవైపు, ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత నెలకొంది. తమ పార్టీ నేతల అరెస్ట్కు నిరసనగా బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ఆప్ యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఇతర నేతలు ఆప్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఫలితంగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఆప్ ఆందోళన పిలుపుతో ఢిల్లీలోని పండిట్ దిన్దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఐటీవో మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బీజేపీ కార్యలయానికి వచ్చిన ఆప్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.



**ఇరాన్ అధ్యక్షుడి**

## హెలికాప్టర్‌కు ప్రమాదం

- ప్రతికూల వాతావరణంతో ఘటన
- స్పందించిన ప్రధాని మోదీ

వివరాలు 2లో

# నికోబార్ దీవులకు నైరుతి రుతుపవనాలు

- 31న కేరళ తీరాన్ని తాకనున్న రుతుపవనాలు
- ఆగస్టు-సెప్టెంబరులో సాధారణం కంటే అధిక వర్షపాతం
- భారత వాతావరణ శాఖ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
నైరుతి రుతుపవనాలు నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ ఐఎండీ ప్రకటించింది. మాల్దీవులు సహా నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ ప్రాంతాలను ఆదివారం తాకాయని వెల్లడించింది. మే 31వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నట్లు మరోసారి అంచనా వేసింది. భారత వాతవరణ శాఖ ప్రకారం, కేరళలో రుతుపవనాలు ప్రవేశించే సమయం గత 150 సంవత్సరాలుగా మారుతూనే ఉంది. మొదటిసారి ముందుగా 1918లో మే 11నే ప్రవేశించాయి. అత్యంత ఆలస్యంగా 1972 జూన్ 18న ప్రవేశించాయి. ఇక గతేడాది జూన్ 8న, 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. అయితే ఈ ఏడాది సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని ఇటీవల ఐఎండీ అంచనా వేసింది. దీర్ఘకాల సగటు LPAతో మిగతా 2లో

## కేయూ వీసీపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం

విచారణను ఆహ్వానిస్తున్నా
వీసీ తాటికొండ రమేష్

వివరాలు 2లో

## అభివృద్ధిని చేతల్లో చూపిస్తా..

- మాటలు చెప్పడం నాకు తెలీదు
- రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధి చేకూరుస్తా
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం
- ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి
- ఖమ్మం రూరల్ మండలంలో విస్తృత పర్యటన



వివరాలు 2లో

## భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డి

- మల్లారెడ్డి వర్సెస్ అడ్లూరి లక్ష్మణ్
- బందోబస్తు మధ్య యంత్రాంగం సరిహద్దులు గుర్తించే పని



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
భూ వివాదంలో మల్లారెడ్డి వర్సెస్ అడ్లూరి లక్ష్మణ్. హైదరాబాద్లోని పేట్ బషీర్బాద్ పీఎస్ పరిధిలోని సుచిత్రలో సర్వే నంబరు 82కు సంబంధించిన రెండున్నర ఎకరాల భూమి మాదంటే మాదని మాజీ మంత్రి మల్లారెడ్డి, అవతలి వర్గం మిగతా 2లో

# మోదీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు


- అభ్యర్థి గుణగణాలను ఓటర్లు పరిశీలించాలి
- బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్
- రాకేశ్ రెడ్డి విజయం కోసం అందరం శ్రమించాలి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులదే కీలకపాత్ర అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీతో పాటు అభ్యర్థి గుణగణాలను కూడా ఓటర్లు పరిశీలించాలని ఈ సందర్భంగా చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి విజయం కోసం అందరం శ్రమించాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి విజయం కోసం అందరం శ్రమించాలని కేటీఆర్ పార్టీ మిగతా 2లో

# సోనియా ఏనాడైనా పట్టించుకున్నారా?

- రాయ్‌బరేలీ ప్రజలను ప్రశ్నించిన ప్రధాని మోడీ
- సోనియా కుటుంబానికి ఈ స్థానం ఏమైనా జాగీరా?
- వారసత్వ రాజకీయాలకు నిలయంగా రాయబరేలీ
- ప్రధాని మోడీ విమర్శలు



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలీ నుంచి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీకి దిగడంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. తన కుమారుడి కోసం ఆ ప్రాంత ప్రజలను ఓట్లు అడిగిన సోనియా గాంధీ పై విమర్శలు గుప్పించారు. ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. ''సోనియా గాంధీ రాయ్‌బరేలీని వదిలి వెళ్లిపోయారు. కొవిడ్ తర్వాత ఆమె తన నియోజకవర్గాన్ని ఒక్కసారి కూడా సందర్శించలేదు. ప్రస్తుతం తన కుమారుడిని రాయ్‌బరేలీ ప్రజల చేతుల్లో పెడుతున్నానంటూ.. ఓట్లు అడుగుతున్నారు. ఇక్కడ పోటీలో దింపడానికి ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం పని చేసిన ఒక్క కార్యకర్త కూడా మీకు కనిపించలేదా? వారంతా (గాంధీ కుటుంబం) ఈ స్థానాన్ని తమ కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారు'' అని మోదీ విమర్శలు గుప్పించారు.

**వాటికి వీలునామా రాస్తున్నారు..**
వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. ఆ తర్వాత రాయ్‌బరేలీ నుంచి సిద్ధమవ్వడంపై ప్రధాని మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యువరాజ్ (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) వయనాడ్ నుంచి ఇప్పుడు రాయ్‌బరేలీకి పారిపోయారని ఎద్దేవా చేశారు. ''స్కూలుకు వెళ్లే ఎనిమిదేళ్ల పిల్లాడు.. తన తండ్రి అక్కడ చదువుకున్నప్పటికీ.. అలా చెప్పుకోడు. రాయ్‌బరేలీ వెళ్లిన రాహుల్ మాత్రం ఇది తన తల్లిది అని చెబుతూ తిరుగుతున్నారు. ఈ కుటుంబ నేపథ్యం ఉన్నవారు ఎంపీ స్థానాలకు వీలునామా రాస్తున్నారు. ఇలాంటి కుటుంబ పార్టీల నుంచి ఝార్ఖండ్‌ను కాపాడాలి'' అని పిలుపునిచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# కేయూ వీసీ పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం






**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ కొంత కాలంగా మసకబారుతుందన్నది కాదనలేని సత్యం. ఇక్కడ అవినీతి అక్రమాలతో పాలన గాడితప్పుతోంది. ఉపకులపతిగా తాటికొండ రమేష్ నియామకం జరిగిన నాటి నుంచే ఆయనపై అనేక అవినీతి అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే వీసీ అక్రమాలపై 'అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ' టీచర్ల సంఘం జనవరిలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. వీటిని ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విచారణ నిమిత్తం డైరెక్టర్ జనరల్ విజిలెన్స్‌కు పంపారు. వీసీ నియామకానికి 10 ఏళ్ల ప్రొఫెసర్ అనుభవం తప్పనిసరి అని యూజీసీ నిబంధనలు చెప్తున్నా గత ప్రభుత్వం వీసీగా రమేశ్‌ను నియమించిందన్నారు. అర్హత లేని వీసీ పాలన వల్ల అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఇబ్బందులుపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ అక్రమంగా బదిలీలు, పాలన పదవులు, అక్రమ డిప్యూటేషన్లు చేశారని ఆరోపించారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమౌతున్నా పట్టించుకోలేదని భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని ఫిర్యాదులో టీచర్ల సంఘం తెలిపింది.

పీహెచ్డీ ప్రవేశాలపై ప్రశ్నిస్తే విద్యార్థులపైనే తప్పుడు కేసులు బనాయించారని అర్హతలు కలిగినవారికి ప్రమోషన్లు ఇవ్వలేదని సంఘం సభ్యులు చెబుతున్నారు. ఎన్నికల నియామావళి కూడా ఉల్లంఘించారని అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య అనిశా అధికారులకు చిక్కిన ఒక ఉదంతమే అక్రమాలకు నిదర్శనమని తెలిపారు. వీసీ అక్రమాలపై కేయూ పాలక మండలికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు.

విజిలెన్స్ విచారణను ఆహ్వానిస్తున్నానని వీసీ తాటికొండ రమేష్ తెలిపారు. కేయూ వీసీగా పనిచేసిన మూడేళ్లలోనూ ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి వైస్ ఛాన్సలర్ గా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని కేయూ అభివృద్ధికి కృషి చేశానని రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. తన పదవీ కాలంలో ఒక్క పర్మినెంట్ రిక్రూట్మెంట్ కూడా జరగలేదని విశ్వవిద్యాలయం భూమి ఒక్క గుంట కూడ అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగానని చెప్పారు. అడ్డదారిలో ప్రమోషన్ల పొందాలని చూసే వారు, వర్సిటీ అభివృద్ధిని ఓర్వలేక దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఫిర్యాదులు అక్రమ అడ్మిషన్లు కావాలని గగ్గోలు పెట్టే వారంతా చేసినవేనని ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటి నుంచి టెట్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి**

ఉండనుంది. కాగా తొలిసారిగా ఆన్ లైన్ పద్ధతిలో ఈ పరీక్ష కొనసాగనుంది. ఈనేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ కు తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 2,86,386 అప్లికేషన్లు వచ్చాయి. పేపర్ 1కు 99,958 మంది దరఖాస్తులు చేసుకోగా పేపర్ 2కు 1,86,428 అప్లికేషన్లు వచ్చాయి. వాస్తవానికి మే 20 నుంచి జూన్ 3 వరకు 15 రోజులు పరీక్షలు ఉంటాయని తొలుత అధికారులు వెల్లడించారు. కానీ వరంగల్‌నల్లగొండఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ తేదీల్లో మార్పులు చేర్పులు జరిగాయి. ఈనెల 27న పోలింగ్ జరగనుండటంతో మే 20 నుంచి జూన్ 2 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణకు మొత్తం 80 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో 25 సెంటర్లు ఏర్పాటుచేశారు. రంగారెడ్డిలో 17 కేంద్రాలున్నాయి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు.

# నికోబార్ దీవులకు నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి**



పోలిస్తే వచ్చే రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని తెలిపింది. వచ్చే సీజన్‌లో LPA 87 సెంటీమీటర్లగా అంచనా వేసింది. లానినా పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా ఉండడం వల్ల ఆగస్టు సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్ నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్లో 9 సార్లు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని తెలిపింది. లానినా ప్రభావంతో ఈసారి ఆగస్టుసెప్టెంబరు కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావొచ్చని పేర్కొంది. అందుకు అనుగుణంగానే రుతుపవనాల కదలిక ఉందని తెలిపింది.



# లోక్‌సభ ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్
- 49 నియోజకవర్గాల్లో 695 మంది అభ్యర్థులు పోటీ
- రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ, లఖ్‌నవూ నుంచి రాజ్‌నాథ్ సింగ్, అమేఠీ నుంచి స్మృతి ఇరానీ పోటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఐదో విడతలో ఉత్తర్‌ప్రదేశ్‌లో 14 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలో 13, బిహార్‌లో 5, జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లో చెరొకటి, ఝార్ఖండ్ 3, ఒడిశా 5, బంగాల్‌లో 7 లోక్‌సభ స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న 695మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. ఐదో విడతలో పలువురు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బీజేపీ అగ్రనాయకులు రాజ్నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీయూష్ గోయల్, LJP అధినేత చిరాగ్ పాసవాన్ సహా పలువురు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్నారు. 1999 నుంచి అక్కడ హస్తం పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. 2004 నుంచి 2024 వరకూ రాయ్‌బరేలీ నుంచి ప్రాతినిథ్యం వహించిన సోనియాగాంధీ ఈసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఫలితంగా ఆ స్థానంలో ఆమె కుమారుడు రాహుల్ పోటీకి దిగారు. వయనాడ్ సిట్టింగ్ ఎంపీ అయిన రాహుల్ అక్కడి నుంచి రెండోసారి బరిలో ఉన్నారు.

**బీజేపీ x కాంగ్రెస్- ఈసారి అమేఠీ ఎవరిది?**

బీజేపీ సీనియర్ నేత, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లఖ్‌నవూ నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో విజయభేరి మోగించారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రవిదాస్ మెహ్రోత్రా రాజ్‌నాథ్‌తో తలపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మరో కంచుకోట అయిన అమేఠీని 2019 ఎన్నికల్లో బద్దలు కొట్టిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ రెండోసారి అక్కడి నుంచి పోటీలో ఉన్నారు. గాంధీ కుటుంబానికి సన్నిహితునిగా ముద్రపడిన కిషోరీలాల్ శర్మ ఈసారి కాంగ్రెస్ తరఫున అమేఠీలో పోటీ చేస్తున్నారు. BSP నుంచి నన్హే సింగ్ చౌహాన్ బరిలో ఉన్నారు.

# బీఆర్ఎస్ తీరుగానే కాంగ్రెస్ పాలన

- కాంగ్రెస్ అమలు కానీ హామీలు వాగ్దానం చేసింది
- ఆరు నెలలకే కాంగ్రెస్ ను ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- పీపుల్స్ ఓరియెంటెడ్ లో మోడీ పాలన
- ఎంపి ఎన్నికలో ఎవరూ ఊహించని ఫలితాలు వస్తాయి
- బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



గత రాష్ట్ర ప్రభుత్వం తీరుగానే కాంగ్రెస్ సర్కార్ పాలన కొనసాగిస్తుందని, మార్పు ఎక్కడ కనిపించట్లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అమలు కానీ అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసి విస్మరిస్తుందని మండిపడ్డారు. కానీ ప్రధాని మోదీ దేశం ముఖ్యం అని భావించి, ప్రపంచంలో దేశాన్ని మంచి స్థానంలో పెట్టాలని కృషి చేస్తున్నారని పవర్ ఓరియెంటెడ్ కాకుండా పీపుల్స్ ఓరియెంటెడ్ పాలన అందిస్తున్నారన్నారు. అందువల్లే పదేళ్ల పాలన తర్వాత కూడా ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని దేశ ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేధావులంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎవరి క్యారెక్టర్ ఏమిటి? ఎవరి కమిట్మెంట్ ఏంటో చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ సంకీర్ణ రాజకీయాలకు స్వస్తి పలికారని, భారత్ ఇప్పుడు ఐదవ ఆర్థిక వ్యవస్థకు తీసుకు వచ్చారన్నారు. దీనిని మూడో స్థానానికి తీసుకురావడమే లక్ష్యంగా మోదీ పని చేస్తున్నట్లు చెప్పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న విధంగా గోకుల్ చాట్ బాంబు దాడులు, సరిహద్దుల్లో సైనికుల మృతులు నేడు ప్రధాని పాలనలో లేవని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు ఊహించని, ఏ సర్వే సంస్థలు చెప్పలేని రిజల్ట్ వస్తుందని ఈటల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ జిల్లా ఆ జిల్లా అంటూ తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కమలానికే ఓటు వేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లాకు వచ్చిన ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ప్రజలందరూ ఒక్కటే ఆలోచనతో దేశ రక్షణ కోసం, దేశ పురోగతి, అంతర్గత భద్రత, దేశాన్ని ప్రపంచ పటంలో చూపించాలంటే మళ్లీ మోదీనే ప్రధాని కావాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఆరు నెలలకే ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు తప్ప ఇంకేమైనా చేసిందా అని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని, కనీసం రూపాయి ఖర్చు లేని రేషన్‌కార్డు కూడా ఇవ్వలేక పోయిందని హస్తంపై మండి పడ్డారు.

# మోదీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు




**మొదటిపేజీ తరువాయి**

శ్రేణులకు సూచించారు. భువనగిరి బీఆర్ఎస్ నేతలు రాకేశ్రెడ్డి విజయం కోసం కష్టపడాలని కోరారు. రాకేశ్రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చారని తెలిపారు. బిట్స్ పిలానీలో చదివిన ఉన్నత విద్యావంతుడని కొనియాడారు. సొంత గడ్డపై ప్రేమతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఈ శాసనమండలి ఎన్నిక ఐదు రకాలుగా జరుగుతుందని పార్టీ శ్రేణులకు వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్రెడ్డిని అందరికీ కేటీఆర్ పరిచయం చేశారు. పదేళ్ల మోదీ పాలనలో పెద్దగా జరిగిందేమీ లేదు : అనంతరం ప్రధాని మోదీపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గతంలో మోదీ అన్నారని గుర్తు చేసి, అనంతరం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ఎన్నో చెప్పారన్నారు. కానీ చేసిందేమీ లేదని విమర్శించారు. మోదీ పదేళ్ల పాలనలో పెద్దగా జరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. అలాగే సామాన్యులకు ఒరిగిందేమీ లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తా..



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అభివృద్ధిని చేతల్లో చూపిస్తానని,పార్టీలకు అతీతంగా పనిచేస్తానని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. 'మీ చెంతకే మీ మంత్రి పొంగులేటి' అనే నినాదంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మతల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామస్తులతో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల గురించి గ్రామపెద్దలు, ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. తరువాత పద్మశ్రీ వనజీవి రామయ్యతో కాసేపు ముచ్చటించారు. అనంతరం పోలేపల్లి, పల్లెగూడెం, గోళ్లపాడు, తీర్థాల, పొలిశెట్టిగూడెం, మంగలిగూడెం, తనగంపాడు, గూడూరుపాడు, ఎం. వెంకటయపాలెం, కాచిరాజుగూడెం, ఆరెకోడుతండా, ఆరెకోడు, చింతపల్లి, ఆరెంపుల గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మీ ఇంటి పెద్ద కొడుకుగా ఉండి... మీ కష్ట సుఖాలను పంచుకుంటానని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజలను జన్మజన్మలా గుర్తుపెట్టుకుంటానని, వారి రుణం తప్పకుండా తీర్చుకుంటానని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు.

# బెయిల్ పై ఉన్నోళ్లు దేశాన్ని ఉద్ధరిస్తారా?

**ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



స్కాంలలో జైలుకెళ్లిన వారు, బెయిల్ పై ఉన్నవారా దేశాన్ని ఉద్ధరిస్తారా? అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్న కాంగ్రెస్, ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన నాయకులు అనేక కుంభకోణాల కేసుల్లో జైలుకెళ్లిన వారు, బెయిల్ పై ఉన్నవారు ఉన్నారని, అలాంటి వారు దేశ ప్రజలకు గ్యారంటీలు ఇస్తుండటం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవాచేశారు. అవినీతి కేసుల్లో జైలుకెళ్లి, ఆ తర్వాత ష్యూరిటీలపై, వ్యక్తిగత పూచీకత్తుపై బయటకు వచ్చి.. దేశ ప్రజలకు అనేక అంశాలపై గ్యారంటీలు ఇస్తామంటుంటే దేశ ప్రజలు నవ్వుకుంటున్నారని చురకలంటించారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, కేజ్రీవాల్, మమతా బెనర్జీ లాంటి వారు అధికారంలో ఉన్న సమయంలో అనేక కుంభకోణాలకు పాల్పడ్డవారేనని విమర్శలు చేశారు. అనేక కేసుల్లో ఈడీ నోటీసులు, సీబీఐ నోటీసులు అందుకున్నారని విరుచుకుపడ్డారు. కోర్టుల్లో కేసుల విచారణ కూడా జరుగుతోందని విమర్శలు గుప్పించారు. లిక్కర్ కేసులో కోర్టు పర్యవేక్షణలో ఈడీ విచారణ పారదర్శకంగా కొనసాగుతోందని ఆయన వివరించారు. ఇది భారీ కుంభకోణమని, ఇందులో దోషులెవ్వరూ తప్పించుకోలేరని పేర్కొన్నారు. లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి బెయిల్ పై బయటకు వచ్చారని ప్రభాకర్ విమర్శించారు. మద్యం అమ్మకాల్లో భాగంగా కొంతమంది వ్యక్తులు, కొన్ని సంస్థల కోసం విధానాలు రూపొందించి ప్రభుత్వపరంగా ప్రయోజనం కలిగించాలని ప్రయత్నించిన వ్యక్తులందరూ ఈ కేసులో పీకల్లోతులో ఇరుక్కున్నారన్నారు. క్విడ్ ప్రోకోకు పాల్పడిన కేసు విచారణలో త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు.

# భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

వారు వాదిస్తున్నారు. తమ భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ వేశారంటూ మల్లారెడ్డి అనుచరులు కంచెను కూల్చడం ఘర్షణకు దారి తీసింది. ఇరు వర్గాలు పరస్పరం ఫిర్యాదులతో ఉద్రిక్తతలకు దారి తీయగా రంగంలోకి దిగిన అధికారులు సర్వే నంబరు 82 భూమిలో సర్వే చేపట్టారు. బందోబస్తు మధ్య యంత్రాంగం సరిహద్దులు గుర్తించే పనిలో పడ్డారు. సర్వే నంబరు 82లో ఉన్న భూమి మొత్తం తమదేనని మాజీ మంత్రి మల్లారెడ్డి చెబుతున్నారు. అందుకు సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ భూమిని 15 ఏళ్లు క్రితం కొనుగోలు చేశామన్నారు. ఈ భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు ట్యాక్స్లు కడుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి తనపట్ల వివక్ష చూపుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ సైతం ఎనిమిది నెలలుగా తన దగ్గరకు వచ్చి ఈ తతంగా నడుస్తోంది. ఎమ్మెల్యే అయిన తనకే భద్రత లేకపోతే సామాన్యులకు ఏం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమది తప్పుంటే ఆ భూమిని వాళ్లనే తీసుకోమని మాజీ మంత్రి మల్లారెడ్డి సవాల్ విసిరారు

# ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్‌కు ప్రమాదం

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న ఛాపర్ ఆదివారం 'హార్డ్ ల్యాండింగ్'కు గురైంది. ఈ విషయాన్ని స్థానిక మీడియా తెలిసింది. ప్రతికూల వాతావరణమే ఈ ఘటనకు కారణమని తెలుస్తున్నది. సంఘటన జరిగిన ప్రదేశాన్ని గుర్తించేందుకు రెస్క్యూ బృందాలు ప్రయత్నిస్తున్నాయని ఇరాన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రెస్‌టీవీ పేర్కొంది. ఈ మేరకు వీడియోను రిలీజ్ చేసింది. ఇరాన్‌లోని తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లో రైసీ ప్రయాణిస్తున్నారని.. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వాయువ్యంగా 600 కిలోమీటర్ల దూరంలో.. అజర్‌బైజాన్ దేశానికి సరిహద్దులో ఉన్న జోల్ఫా సమీపంలో ఈ సంఘటన జరిగిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థలు తెలిపాయి. హెలికాప్టర్‌లో తూర్పు అజర్‌బైజాన్ గవర్నర్ అయతుల్లా అల్ హాషీమ్, ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్డొల్లాహియాన్ ఉన్నారని మీడియా తెలిసింది. రైసీ ప్రయాణిస్తున్న చాపర్ క్రాష్ అయ్యిందని పేర్కొంది. ఇరాన్ ప్రెసిడెంట్ ఇబ్రహీం రైసీ కాన్వాయ్‌లోని హెలికాప్టర్ 'ప్రమాదం' చిక్కుందని మీడియా పేర్కొంది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసిందని సమాచారం. రైసీ ఆదివారం తెల్లవారు జామున అజర్‌బైజాన్‌లో అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్‌తో కలిసి డ్యామ్‌ను ప్రారంభించారు. ఆరాస్ నదిపై రెండు దేశాలు కలిసి మూడు డ్యామ్‌లను నిర్మించాయి. రెండు దేశాల మధ్య చిన్న చిన్న సమస్యలు ఉన్నా.. రైసీ ఆ దేశంలో పర్యటించారు. ఇరాన్ దేశంలో అనేక హెలికాప్టర్‌ను ఎగురవేస్తుంది. 2021 అధ్యక్ష ఎన్నికల్లో రైసీ గెలిచారు. అయితే, ఓటింగ్‌లో ఇస్లామిక్ రిపబ్లిక్ చరిత్రలో అతి తక్కువ ఓటింగ్ నమోదైంది.

**స్పందించిన ప్రధాని మోదీ**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఆదివారం ప్రెసిడెంట్ రైసీ హెలికాప్టర్ సంబంధించిన నివేదికల పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నాము. ఈ సమయంలో ఇరాన్ ప్రజలకు మేము సంఘీభావంగా ఉన్నాము. అధ్యక్షుడు, ఆయన సహచరుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నాము." అని ఎక్స్లో ట్వీట్ చేశారు



## ప్రకృతికి ఆధునిక సొబగులు...

కాంక్రీట్ భవనాలే ఆధునిక జీవనశైలికి ప్రతీకగా మారుతున్న ఈ రోజుల్లో పర్యావరణహితమైన ప్రాజెక్టులను ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవీ గ్రూప్ చేపట్టింది. నగరంలో ప్రముఖ బిల్డర్లకు ధీటుగా జనాలను ప్రకృతి చెంతకు చేర్చేలా ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువస్తోంది. కాంక్రీట్ జంగిల్‌లోనూ ప్రకృతిని ఆస్వాదించే నిర్మాణ శైలితో సరికొత్త ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అత్యధికంగా ఓపెన్ స్పేస్‌తో నేచురల్ వెంటిలేషన్, స్వచ్ఛమైన గాలి ప్రసరించేలా ప్రాజెక్టులను వాసవి గ్రూప్ చేపడుతోంది. నిర్మాణంలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులన్నింటిని ఐజీబీసీ ధృవీకరించడం విశేషం. అందులో ప్రధానంగా ఎల్బీ నగర్ కేంద్రంగా విస్తరిస్తున్న వాసవీ ఆనంద నిలయం, కొంపల్లి సమీపంలో చేపట్టిన వాసవి ఆవాస, భువీతోపాటు నానక్ రాంగూడలోని హైరైజ్ అపార్ట్మెంట్ వాసవి అట్లాంటిస్, కూకట్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న వాసవీ సరోవర్ పర్యావరణ ప్రేమికులకు ప్రత్యేకంగా ఆకట్టుకునేలా నిర్మిస్తున్నారు. వాసవీ చేపట్టిన మెజార్టీ ప్రాజెక్టులకు ఐజీబీసీ సర్టిఫికేషన్‌తో ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టుల కోసం చూసేవారికి సరైన వేదికను వాసవీ గ్రూప్ కల్పిస్తోందని మార్కెటింగ్ హెడ్ కుశలవ్ రెడ్డి వివరించారు.

2ND EDITION
IGBC GREEN PROPERTY SHOW
17, 18 & 19 MAY 2024 | HITEX, HITEC CITY, HYDERABAD

విశాలభారతి, హైదరాబాద్ : పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ జనాలను పర్యావరణానికి దూరమయ్యేలా చేస్తున్నాయి. అందరికీ సొంతిళ్లు తప్పనిసరి కావడంతో... తప్పని పరిస్థితుల్లో పిట్టగూళ్ల లాంటి అపార్టుమెంట్లకు చేరిపోతున్నారు. అనివార్యంగా మారిన ఆధునిక జీవనంలో అప్పటివరకు పచ్చని చెట్లు, చేను, చెలకల మధ్య పెరిగిన జనాలు కూడా కాంక్రీట్ జంగిల్‌లో నిస్తేజంగా మారిపోతున్నారు. అదే నిజమైన జీవనశైలిగా భావించి బతికేస్తున్నారు. అలా దూరమైన పర్యావరణాన్ని ఐజీబీసీ ప్రాపర్టీ షోలో కొలువుదీరిన హరిత భవనాలు ఇప్పుడు జనాలకు వింతగా, కంటికి ఇంపుగా కనిపిస్తున్నాయి. కనుచూపు మేరలో కాంక్రీట్ భవనాలు తప్పా... పచ్చని ఆకులు కనిపించని నగరంలో గ్రీన్ బిల్డింగులు అరణ్యంలా అందుబాటులోకి వస్తున్నాయి. సూర్యుడు తాకని ఇండ్లకు స్వస్తి చెప్పి స్వచ్ఛమైన వాతావరణంలో ఆహ్లాదాన్ని పంచే హరిత నిలయాలు నగరజీవులను ఆహ్వానిస్తున్నాయి. చుట్టు ముట్టిన కర్బన ఉద్గారాలను కట్టడి చేసేలా హైదరాబాద్ నగరంలో విస్తరిస్తున్న గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులు మీకోసం...



# కాంక్రీట్ జంగిల్‌లో హరిత భవనాలు


### ఐజీబీసీ ప్రాపర్టీ షోతో జనాల్లోకి గ్రీన్ బిల్డింగులు ▪ ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టులతో ఆకట్టుకున్న ఐజీబీసీ ప్రదర్శన

## పశ్చిమాన ఏకో ఫ్రెండ్లీ వెస్ట్ బ్రూక్



శరవేగంతో దూసుకుపోతున్న హైదరాబాద్ నగర పశ్చిమ ప్రాంతంలో... కనుమరుగు అవుతున్న పచ్చదనాన్ని కొనుగోలుదారుల దరి చేర్చేలా సైబర్ సిటీ నిర్మాణ సంస్థ ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టుగా వెస్ట్ బ్రూక్‌ను చేపట్టింది. కోకాపేట్ కేంద్రంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో డబుల్, త్రిపుల్ బెడ్రూంలూ అందుబాటులో ఉన్నాయి. 82శాతం ఓపెన్ స్పేస్‌తో ప్రతి యూనిట్‌కు ఈవీ ఛార్జింగ్ పాయింట్‌తో కార్బన్ ఫుట్ ప్రింటింగ్ తగ్గించేలా ప్రాజెక్టును చేపట్టింది. ఐజీబీసీ ప్రీ సర్టిఫైడ్ గోల్డ్ రేటింగ్‌తో ఉన్న వెస్ట్ బ్రూక్ విశాలమైన భవనాల నడుమ ప్రకృతిని ఆస్వాదించేలా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అదేవిధంగా హైటెక్ సిటీకి నాలుగు కిలోమీటర్ల దూరంలో చేపట్టిన మరో ఐజీబీసీ ప్లాటినమ్ ప్రీ సర్టిఫైడ్ ప్రాజెక్టు సైబర్ సిటీ మెరీనా స్కైస్. ఎటు చూసిన పచ్చదనం కనిపించేలా 82శాతం ఓపెన్ స్పేస్‌తో ధారళంగా సహజసిద్ధమైన వెలుతురు ప్రసరించే విధానంలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పేరుకు తగ్గినట్లుగా ఆకాశంలో విహరిస్తున్న స్వచ్ఛమైన అనుభూతిని అందించేలా చేపడుతున్నారు.

## సుస్థిరమైన నివాసంలో ఆరోగ్యాన్ని పంచే ఆర్గానో...



రియల్ ఎస్టేట్ రంగంలోనూ వినూత్న ఆలోచన, సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిరమైన జీవనాన్ని సాధ్యం చేసేలా ఆర్గానో సంస్థ నగర వాసులను పల్లె అనుభూతులను అందిస్తోంది. ఏకో ఫ్రెండ్లీ విధానంలో... ప్రకృతిని ఆస్వాదించేలా సేంద్రీయ వాతావరణంలో ఉండే ఫార్మ్ హౌజ్ కాన్సెప్ట్ తో హరిత భవనాలను నిర్మిస్తోంది. దేశంలోనే తొలి వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేట్ పొందిన విధానంతో ప్రాజెక్టులను చేపడుతుంది. పీల్చే గాలి, తినే తిండి, పండించే భూమి, నివసించే ఇళ్లు, తాగే నీరు పూర్తిగా పర్యావరణహితంగా ఉన్నప్పుడే ప్రకృతి నిలబడుతుందని నమ్మడమే కాకుండా... పట్టణాల నుంచి పల్లె అనుభూతులనిచ్చే ప్రాజెక్టులను చేపడుతుంది. పేరుకు తగినట్టుగా ఆర్గానో సంస్థ... నగరానికి కూతవేటు దూరంలో పల్లె ప్రాంతంలోనూ ఆధునాతన, సుస్థిరమైన లగ్జరీ ఫార్మ్ హౌజ్‌లను ఆర్గానో కందవాడ, ఆర్గానో నాంది, ఆర్గానో దామరగిద్ద, ఆర్గానో అంతారం, ఆర్గానో రూర్బన్ నెస్ట్ ప్రాజెక్టులను చేపడుతోంది. పట్టణ జనాలను ప్రకృతి నిండిన వాతావరణంలోకి తీసుకెళ్లే విధంగా ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు వీలుగా నిర్మిస్తున్నారు.

## గిరిధారి ప్రకృతికి రహదారి...



మోస్ట్ ఎమర్జింగ్ ప్రాంతాల్లో ఒకటిగా, హైదరాబాద్ నగర జీవ నదికి సమీపంలో ఉండే కిస్మత్ పురా కేంద్రంగా గిరిధారి చేపట్టిన గిరిధారి హ్యాపినెస్ హబ్, గిరిధారి వ్యూ(VUE) పర్యావరణానికి రహదారిలా నిలుస్తున్నాయి. ప్రస్తుతం రెండు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉండగా... ప్రకృతి నిండిన వాతావరణంలో సొంతింటి కలను నిజం చేసేలా చేపడుతోంది. కిస్మత్‌పురాలో ఐదెకరాల విస్తీర్ణంలో చేపట్టిన హ్యాపినెస్ హబ్ ప్రాజెక్టును ఎటు చూసిన పచ్చదనం పరుచుకున్నట్లుగా నిర్మిస్తున్నారు. జంట జలాశయాలకు సమీపంలో, అనునిత్యం ప్రవహించే మూసీ పరివాహక ప్రాంతం వెంబడి నిర్మిస్తున్న ఈ ఆధునాతన నివాసాలు నగర వాసులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటాయని గిరిధారి మార్కెటింగ్ మేనేజర్ నవ్యశ్రీ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న డబుల్, త్రిపుల్ బెడ్రూం ఫ్లాట్లతో పర్యావరణహితంగా నిర్మిస్తుండగా ఈ రెండు ప్రాజెక్టులను ఐజీబీసీ ధృవీకరించినట్లుగా పేర్కొన్నారు.

## ఆకట్టుకునే ఆక్వాంటిస్..




హైదరాబాద్ కేంద్రంగా శరవేగంగా హైరైజ్ కల్చర్ విస్తరిస్తోంది. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా హానర్ గ్రూప్ సరికొత్త ప్రాజెక్టులతో ఆధునిక నిర్మాణ శైలితో, ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రైమ్ లోకేషన్లకు సమీపంలో హానర్ ఆక్వాంటిస్ పేరిట హైరైజ్ ప్రాజెక్టును చేపట్టింది. 80శాతం ఓపెన్ స్పేస్‌తో విస్తారమైన నేచరల్ వెంటిలేషన్‌కు ఆస్కారం ఉండేలా లగ్జరీయస్ హైరైజ్ ప్రాజెక్టులను అందిస్తోంది. డబుల్, త్రిఫుల్ బెడ్రూం ఫ్లాట్లతో ఐజీబీసీ ప్రీ సర్టిఫైడ్ ప్రాజెక్టుగా ఆక్వాంటిస్ నిలిచింది.

## పర్యావరణాన్ని పరిచే రాజపుష్పాలు...



పేరుకు తగినట్టుగానే రాజసం నిండిన ప్రాజెక్టులను చేపట్టి ప్రముఖ నిర్మాణ సంస్థ రాజపుష్ప. లగ్జరీయస్ లైఫ్ స్టయిల్‌కు అనుకూలంగా ఉండే ప్రాజెక్టులతోపాటు, పర్యావరణహితమైన ప్రాజెక్టులను చేపట్టింది. లగ్జరీయస్ ఆల్ట్రా మోడ్రన్ విల్లా ప్రాజెక్టుల నుంచి మొదలుకుంటే ఏకో ఫ్రెండ్లీ ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తోంది. ఉరుకుల పరుగుల జీవనంలో ప్రకృతితో మమేకయ్యే ప్రాజెక్టులను చేపడుతోంది. చుట్టూ పచ్చదనం పరిచినట్లుగా ఉండే మంచిరేవుల కేంద్రంగా రాజపుష్ప ఇన్ఫినా ప్రశాంతమైన వాతావరణంలో కనువిందు చేస్తోంది. 12 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టి ఈ ప్రాజెక్టు ఆధునాతన హరిత అభయారణ్యాన్ని తలపించేలా నిర్మిస్తున్నారు. ప్రకృతిని ఆలుముకున్న పట్టణాలను అందిస్తోంది. అదేవిధంగా తెల్లాపూర్ కేంద్రంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ నేచరిస్టిక్ ప్రాజెక్టు రాజపుష్ప ఇంపీరియా కూడా ఉంది. వందశాతం నేచురల్ వెంటిలేషన్, చుట్టూ ప్రసరించే స్వచ్ఛమైన గాలితో ఆహ్లాదకరమైన జీవనాన్ని అందించేలా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ సమీపంలో పచ్చందాలు నిండిన లగ్జరీయస్ ప్రాజెక్టుగా ఇంపీరియా నిలిచింది. ఆధునాతన సదుపాయాలతో, మోడ్రన్ లైఫ్ కొనసాగించేలా ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నామని, నగర వాసుల జీవన విధానంలో పచ్చదనం కోరుకునే వారికి అనువైన, ఆసక్తి కలిగించే ఆధునాతన లగ్జరీయస్ హైరైజ్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లుగా రాజపుష్ప సిబ్బంది వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.







# వరల్డ్ క్లాస్ మౌలిక వసతులతో హైదరాబాద్ అభివృద్ధి





- సుస్థిరమైన విధానాలతో తీర్చిదిద్దేలా ప్రభుత్వ ప్రణాళికలు
- తెలంగాణకు ప్రత్యేక వన్నె తీసుకువస్తున్న ఐజీబీసీ ఆలోచనలు
- రాష్ట్రాన్ని పర్యావరణహితంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం
- ఐజీబీసీ గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, వెంకట్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్ :**

గ్రీన్ బిల్డింగ్ విధానాలతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శనీయంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైటెక్స్‌లో జరిగిన ఐజీబీసీ గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షో ముగింపు వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ఆయన మాట్లాడుతూ... అత్యధిక గ్రీన్ ఫుట్ ప్రింట్ తీసుకురావడంలో ఐజీబీసీ ఎనలేని సేవలు అందిస్తుందని, హరిత భవనాలతో తెలంగాణకు ప్రత్యేక వన్నె తీసుకువచ్చేలా కృషి చేస్తోందని కొనియాడారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను సహచర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మల్లు మాట్లాడుతూ... హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా ప్రపంచ పటంలో నిలిపేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్, నగరం నలువైపులా మెట్రో విస్తరణ, విస్తరిస్తున్న పట్టణీకరణకు అనుగుణంగా రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపులార్) అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గ్రీన్ బిల్డింగ్ విధానాలను సామాన్యుడికి చేరువ చేసేలా ఐజీబీసీ కృషి చేయాలని, నిర్మాణ రంగానికి అవసరమైన పూర్తి సహకారం, గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ప్రోత్సాహకాల అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. సుస్థిర పర్యావరణ విధివిధానాలపై జనాలకు అవగాహన కల్పించేలా ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమన్నారు. పర్యావరణ, సుస్థిర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఐటీ, నిర్మాణ రంగాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వం దృష్టి సారించినట్లుగా వెంకట్ రెడ్డి తెలిపారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అనూహ్య రీతిలో అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఆచరణాత్మక అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడంలో నిర్మాణ రంగ సంస్థలు, ప్రాతినిధ్యం వస్తున్న వ్యవస్థలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. సుస్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు ఐజీబీసీ కూడా ప్రభుత్వానికి అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి టైర్ 2 నగరాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఈ క్రమంలో ఐజీబీసీ చేపట్టిన హరిత విధానాలకు ప్రభుత్వం పూర్తి మద్ధతు ఉంటుందని, రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధికి నాంది పలుకుదామన్నారు. హరిత భవనాల్లో తెలంగాణ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించినట్లుగా సీఐఐ తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ సాయి దేవరాజుల ప్రసాద్ అన్నారు. ప్రపంచంలోనే గ్రీన్ బిల్డింగ్ మూమెంట్ ఆరంభంలోనే తొలి గ్రీన్ బిల్డింగ్, గ్రీన్ హోమ్ హైదరాబాద్ కేంద్రంగా నిర్మించినట్లుగా తెలిపారు. తొలి గ్రీన్ ఎయిర్ పోర్టు, గ్రీన్ రైల్వే స్టేషన్, గ్రీన్ ఫ్యాక్టరీ భవనాలు కూడా హైదరాబాద్ కేంద్రంగానే ఉన్నాయన్నారు. హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, ఖమ్మం వంటి నగరాలు కూడా ఐజీబీసీ గ్రీన్ సిటీస్ రేటింగ్ విధానాలను అమలు చేసి సుస్థిరమైన హరిత అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆధునాతన విధానంలో డెవలప్ చేసి, ప్రపంచంలోనే ఉన్నతమైన ప్రాజెక్టుగా తీర్చిదిద్దాలని సీఐఐఐజీబీసీ వైస్ చైర్మన్ సీ. శేఖర్ రెడ్డి అన్నారు. సింగపూర్ తరహాలో హైదరాబాద్ నగరాన్ని రూపాంతరం చేయాలన్నరు. సామాన్యుడి సొంతింటి కలలను సాకారం చేసే విధంగా రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన పన్ను విధానాలను అమలు చేయాలన్నారు. ఇక గ్రీన్ బిల్డింగ్ విధానాలను పూర్తి స్థాయిలో అమలు చేసే విధంగా ప్రోత్సాహకాలు కల్పించాలని, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. పుష్కళమైన ఆర్థిక, ఉద్యోగ వనరులను అందించే రియల్ ఎస్టేట్ రంగానికి సహకరించాలని శేఖర్ రెడ్డి తీసుకురావాలన్నారు. భావి తరాలకు సుస్థిరమైన పర్యావరణమైన, సహజ వనరులను పరిరక్షించడమే లక్ష్యంగా గ్రీన్ మూమెంట్‌ను మరింతగా జనాల్లో తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. చివరగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఐటీ రంగంతోపాటు, మాన్యుఫాక్చరింగ్ రంగాలను కూడా అభివృద్ధి చేయగలిగితే తెలంగాణకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఐజీబీసీ చేపట్టి గ్రీన్ మూమెంట్‌కు తమవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని మరో అడుగు ముందుకు తీసుకెళ్లే విధంగా ఐజీబీసీ అంకుఠిత దీక్షతో కృషి చేస్తుందన్నారు. భావితరాలకు మెరుగైన జీవన విధానాలను అందించేలా, సహజ వనరులను అందించేలా పర్యావరణహితమైన బిల్డింగ్‌లపై అవగాహన కల్పించడంలో ఈ ప్రాపర్టీ షో ఎంతగానో సహకరిస్తుందన్నారు. చివరగా ఐజీబీసీలో ప్రదర్శించిన సుస్థిరమైన భవన నిర్మాణ శైలిని కలిగిన ప్రాజెక్టులకు అవార్డులతో సత్కరించారు. గ్రీన్ బిల్డింగులు అంటే కేవలం గాలి, నీరు, భూమి, సహజ వనరులను పరిరక్షించుకోవడంతోపాటు, నివాసితుల జీవన ప్రమాణాలను పెంపొందించడమే ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో ప్రధాన ఉద్దేశ్యమని పలువురు వ్యాఖ్యానించారు. కాగా ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులను సందర్శించారు.














## అజ్ఞాత దళ నాయకులను వెంటనే కోర్టులో హాజరు పర్చాలి

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

**కేసముద్రం, విశాలభారతి:** కేసముద్రం అంబేద్కర్ సెంటర్ లో అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమంలో భాగంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ.. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్ రాజన్న దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరొకరిని వరంగల్ పోలీసులు ఆరెపల్లి సమీపంలో అరెస్టు చేశారని, వారికి ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కెసిఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నదని, గతంలో తాడువాయి లాంటి కుట్ర కేసులు ప్రజా సంఘాల నాయకులపై ఉపరాజ ద్రోహం కేసులు కేసీఆర్ ప్రభుత్వం బనాయించిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూసపల్లి కుట్రకేసిన బనాయించడంతోపాటు విప్లవ, ప్రజాసంఘాల కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధం కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. దేవి రెడ్డి తదితరులను అరెస్టు చేసి 24 గంటలకు సమయం కావస్తున్నా వారిని అరెస్టు చేసిన విషయం ప్రకటించడం లేదని అన్నారు. వారి ప్రాణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా చట్ట ప్రకారం వారిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, కేసముద్రము తొర్రూర్ సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వరరావు, మహ్మద్ మాదార్, బట్ట మేకల రాజు, బెజ్జంకి బ్రహ్మాచారి, మునిగంటి సుధాకర్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సుందరయ్య

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సుందరయ్య అని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సామేల్ అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) ఇబ్రహీంపట్నం మండలం1 కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.సామేల్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితం మొత్తం పేద ప్రజల కోసం, సమాజ సేవకే అంకితం చేశారన్నారు. చిన్నతనంలోనే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ ప్రాంతంలో నాటి నైజాం నిరంకుశ పాలనకు, దొరలు, భూస్వాముల ఆగడాలకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సారథ్యం వహించి మట్టి మనుషులను మహోన్నతులుగా తీర్చిదిద్ది దొరలు, భూస్వాములను తరిమికొట్టి, నైజాం పాలనను అంతమొందించిన పోరాట యోధుడు సుందరయ్య అని కొనియాడారు. చిన్నతనంలోనే కుల వివక్షను గట్టిగా వ్యతిరేకించారని, దళితులతో సహపంక్తి భోజనాలు చేశారని అన్నారు. వ్యవసాయ కూలీలకు మొట్టమొదటి సారిగా కూలీ సంఘం పెట్టి కూలీల పక్షాన పోరాడారన్నారు. తమకు పిల్లలు పుడితే సమాజ సేవ చేయడానికి ఆటంకంగా ఉంటుందేమోనని పిల్లలను కనకుండా ఉన్న త్యాగమూర్తులు సుందరయ్య దంపతులన్నారు. సుందరయ్య జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని, ఆయన ఆచరణ ఓ పోరాట దివిటీ అని అన్నారు. కులతత్వం, మతతత్వంతో అవినీతిమయమైన విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడుకోవడమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అని సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి సీహెచ్.జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, మండల కమిటీ సభ్యులు డి.గణేష్, టి.నర్సింహ, పి.జగన్, సీహెచ్. బుగ్గరాములు, ఎం. లింగస్వామి, ఎ. వెంకటేష్, సీహెచ్. ముసిలయ్య, ఎం.ఆనంద్, పి.విఘ్నేష్, బి.రవి, బి. యాదగిరి, నాయకులు నర్సింహ, యాదగిరి, అయిలయ్య, శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రచయిత బండి సత్తన్న, ప్రజానాట్యమండలి నాయకులు రాజశేఖర్, ధనేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు





## దాతృత్వం చాటుకున్న లయన్స్ క్లబ్

**పాలకీడు, విశాలభారతి:** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వారు తాము నిరుపేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు. తమిళనాడుకు చెందిన సెట్టియార్ గణేష్ కుటుంబం వ్యాపార నిమిత్తమై నేరేడుచర్ల పట్టణానికి వలస వచ్చి చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని ఈ సమయంలోనే కుటుంబ పెద్ద గణేష్ అనారోగ్యం పాలై, కొన్ని సంవత్సరాలుగా వారు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను అమ్ముకొని భర్త ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం కుటుంబం శత విధాలా ప్రయత్నం చేశారని, కానీ ఎటువంటి ప్రయోజనాలు లేకపోవడంతో శనివారం నాడు ఆయన మృతి చెందారు. కనీసం దహన సంస్కారాలు చేయడానికి వారికి ఆర్థిక వనరులు లేకపోవడ తో వారి కుటుంబానికి క్లబ్ సభ్యులు తమవంతుగా 6,500 రూపాయలు గణేష్ భార్య విజయకు నేడు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, చిత్రం విశ్వనాథ్, చిలకరాజు శ్రీను, గుండ్రెడ్డి సైదిరెడ్డి, అరిబండి కిరణ్, కంది బండ హరిప్రసాద్, గడ్డం సతీష్ రెడ్డి, కొప్పు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ నేత సుందరయ్య

- వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథసారధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాలను తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి రాగన్నగూడలోని ఆ పార్టీ కార్యాలయంలో, సుందరయ్య నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనింగ్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్ హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య చిన్నతనంలోనే అసమానతలకు, అంటరానితనానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి, 1932లో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, తన ఇంటినుండే పోరాటం మొదలు పెట్టారని అన్నారు. సుందరయ్య అత్యంత నిరాడంబరంగా జీవించిన గొప్ప ఆదర్శ నాయకుడని అన్నారు. భూస్వాముల కుటుంబంలో జన్మించి సుందర్ రాంరెడ్డిగా ఉన్న తన పేరును తొలగించుకొని సుందరయ్యగా పేరు మార్చుకున్న గొప్ప ఆదర్శ నాయకుడని కొనియాడారు. తన ఆస్తినంతా పేద ప్రజలకు పంచిన గొప్ప త్యాగశీలి అన్నారు. పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుందని ముందే తన భార్య లీలావతితో మాట్లాడి పిల్లలు కాకుండా ఆపరేషన్ చేసుకొని దేశంలో వున్న పేద ప్రజలే పిల్లలుగా భావించి తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు . అసెంబ్లీకి , పార్లమెంటుకి సైకిల్ మీద చట్టసభలలో ప్రజా సమస్యలపై పోరాడిన ధీశాలి అని అన్నారు. సుందరయ్యను నేటితరం ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కే.అరుణ్ కుమార్, కే.వెంకటకృష్ణ, పార్టీ శాఖ కార్యదర్శులు కొండిగారి శంకర్, ఐ కృష్ణ, కందుకూరి శారద, పార్టీ సీనియర్ నాయకులు బి.శంకరయ్య, జే. ఆశీర్వాదం, పి. మధు, బీ. మాల్యాద్రి, పి.శ్రీనివాసులు, వై. శ్రీను, ఎం.ఆంజనేయులు సాయిరాం, సాయి, శేషమ్మ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమైన రోజులను గుర్తుపెట్టుకోవలే

**హైదరాబాద్, విశాలభారతి:** జీవితంలో ముఖ్యమైన రోజులను గుర్తుపెట్టుకోవలని పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు అనేకమంది ముదిరాజు సంఘ నాయకులు వేంకటేశ్వర్లు కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎం గోపి ముదిరాజ్, ప్రవీణ్, నవీన్, అనిత వల్లి, కళ్యాణ్, సాయి ప్రియ, వైష్ణవి, సంయుక్త ,మహేష్, కృష్ణ లతా తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## విద్య సంవత్సరం ప్రారంభానికి ముందే విద్య వాలంటీర్లు, స్కావేంజర్లను నియమించాలి

- ఎస్టియు జిల్లా అధ్యక్షుడు సాబేర్ అలీ




**పటాన్ చెరు, విశాలభారతి:** విద్య సంవత్సరం ప్రారంభానికి ముందే విద్య వాలంటీర్లు స్కావెంజర్లను నియమించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ డిమాండ్ చేశారు. ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్ తో కలిసి ఆయన ఆదివారం మాట్లాడారు. పాఠశాలలకు స్కావెంజర్లను, ఉపాధ్యాయ కొరతను తీర్చడానికి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి విద్యా వాలంటీర్లను యుద్ధ ప్రతిపాదించిన నియమించాలని కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని, ఉపాధ్యాయుల కొరతను గుర్తించి ఆయా పాఠశాలలలో విద్యా వాలంటీర్లను నియమించాలని చెప్పారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి మీటింగులోనే విద్యా వాలంటీర్లను విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే నియమిస్తామని ప్రకటించిందని, ఇందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. వెంటనే అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి ముందుగా పదోన్నతులు, బదిలీలు చేపట్టి తదనంతరం విద్యా వాలంటరీను వెంటనే నియమించి విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు. యూనిఫార్మ్స్, నోటు పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు ప్రారంభంలోనే విద్యార్థులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు హఫీజ్, జీవన్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు సైనికుల్లా పని చేశారు

- ఎమ్మెల్యే గెలుపులో క్రియాశీల పాత్ర పోషించారు
- మా కోఆర్డినేటర్లకు ఎప్పటికీ అండగా పెండ్యాల వంశీకృష్ణ
- సోషల్ మీడియా కో ఆర్డినేటర్లందరికీ ధన్యవాదాలు
- టీపీసీసీ సోషల్ మీడియా తొర్రూర్ బ్లాక్ కో ఆర్డినేటర్ సతీష్



**పాలకుర్తి, విశాల భారతి:**

పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని గెలిపించడంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు వీర సైనికుల్లా పని చేశారని టీపీసీసీ సోషల్ మీడియా తొర్రూర్ బ్లాక్ కో ఆర్డినేటర్ గంధం సతీష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి విందు ఏర్పాటు చేసి వారి సేవలను కొనియాడిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం నుంచి పలువురు టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు హాజరు కాగా వారిని సీఎం రేవంత్ ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో గంధం సతీష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి చెప్పడం, నాటి అధికార పార్టీ వ్యతిరేక విధానాలపై గళం వినిపించడంలో పాలకుర్తి నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు అహర్నిషలు కృషి చేశారని అన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ నవీన్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీకృష్ణ నేతృత్వంలో నియోజకవర్గంలోని బ్లాక్, మండల, గ్రామ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ఎమ్మెల్యే గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని అన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీకృష్ణ పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా .. ఎన్ని ప్రలోభాలు పెట్టినా తలొగ్గకుండా పని చేశారని అన్నారు. స్టేట్ సెక్రటరీ పెండ్యాల వంశీకృష్ణ తన సాఫ్ట్వేర్ ఉద్యోగానికి సంవత్సరం పాటు సెలవు పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం శాయశక్తులా కృషి చేశారని అన్నారు. ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సోషల్ మీడియా కార్యదర్శి పెండ్యాల వంశీకృష్ణ

మార్గదర్శకంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లను వంశీకృష్ణ ఎప్పటికప్పుడూ కార్యోన్ముఖులను చేశారని అన్నారు. ప్రతి ఒక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ లో మనో ధైర్యం నింపారని అన్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు రెట్టింపు ఉత్సాహంతో పార్టీ గెలుపు కోసం పని చేశారని అన్నారు. ఈ క్రమంలోనే తమ సేవలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 16న సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు విందు ఇచ్చారని అన్నారు. ఈ విందుకు టీపీసీసీ సోషల్ మీడియా తొర్రూరు బ్లాక్ కో ఆర్డినేటర్ గంధం సతీష్, పాలకుర్తి బ్లాక్ కో ఆర్డినేటర్ కొండ శ్రీను, తొర్రూరు మండల కోఆర్డినేటర్ కాసర్ల రవికుమార్, పెద్దవంగర మండల కోఆర్డినేటర్ ఎరుకల సమ్మన్న, రాయపర్తి మండల కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, కొడకండ్ల మండల కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, దేవరుప్పుల మండల కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, పాలకుర్తి మండల కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి, తొర్రూరు పట్టణ కోఆర్డినేటర్ రోహిన్ కుమార్, రాయపర్తి పట్టణ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, పెద్దవంగర పట్టణ కోఆర్డినేటర్ వినోద్, కొడకండ్ల మండల కోఆర్డినేటర్ మనోహర్ హాజరయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి విందు, ఫోటో సెషన్ కు మండల, టౌన్ కోఆర్డినేటర్లకు మాత్రమే అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.




## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి శుభాకాంక్షలు

**పటాన్ చెరు, విశాలభారతి:** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాండురంగా రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌటకూరి బలరెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, సీనియర్ నాయకులు కాటా రాజు గౌడ్, చంద్రశేఖర్, అనిల్, చౌటకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖబర్దార్ భూ కబ్జాదార్ మల్లారెడ్డి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేరు పలికే అర్హత నీకు లేదు
- టీఎస్ ఫ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కొలపురి చంద్రశేఖర్

**సికింద్రాబాద్, విశాలభారతి:** భూ వివాదాల్లో అనవసరంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఏమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరును అన్యాయంగా మాట్లాడడం జరుగుతుందని ఖాబార్ధర్ మల్లారెడ్డి అని టిఎస్ఫ్ రాష్ట్ర చైర్మన్ కె.చంద్రశేఖర్ అన్నారు. ఓయూలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితమే అడ్లూరు లక్ష్మణ్ కి సంబందించిన 6 వందల గజాల భూమిని శ్రీనివాస్ రెడ్డికి అమ్మడం జరిగింది,అట్టి భూమికి లక్ష్మణ్ కి ఎటువంటి సంబంధం లేదు. ఆ భూమిని నువ్వు కబ్జా చేసి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉంటే అక్రమ నిర్మాణాలు చేసింది నువ్వు, జాగ్రత్త ఇకనైనా నీ కిరాయి అనుచరులను పంపించి భూమిని కబ్జా చేసినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరు తీసినందుకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి నీ భూ కబ్జాలు ఆపుకో అని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కొలపురి చంద్రశేఖర్ పేర్కొన్నారు.లేకపోతే నీ కబ్జాలు అన్ని ఓయూ విద్యార్థులే బయటకు తీస్తారని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ ప్రవీణ్, ఉస్మానియా యూనివర్సిటీ బిఎస్ఎఫ్ అధ్యక్షులు అంబేద్కర్, ఆదివాసీ విద్యార్థి సంఘము రాష్ట్ర జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్, గిరిజన విద్యార్థి TSP జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. వంశీ నాయక్, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ యువ నాయకులు నవీన్ విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ల పదోన్నతుల అక్రమాలపై నియమించిన తిరుపతిరావు కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలి

**సికింద్రాబాద్ విశాలభారతి:** సీనియర్ ప్రొఫెసర్ల అక్రమాల చిట్ట విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకి ఇప్పటికే నివేదించామని కావున వారిని ఉపకులాపతులుగా నియమించే విషయంలో జాగ్రత్త వహించాలని ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య ఒక ప్రకటనలో కోరారు.ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ డి. రవీందర్ వీసీ అయిన తర్వాత మూడు సార్లు ప్రొఫెసర్లకు కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం కింద సీనియర్ ప్రొఫెసర్లుగా 51 మందికి పదోన్నతులు కల్పించారు. వైస్ ఛాన్సలర్ డి. రవీందర్ తనకు అనుకూలంగా ఉన్న ప్రొఫెసర్లకు యూజీసీ, యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా పక్షపాత ధోరణి ప్రదర్శిస్తూ సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించారు. కొంతమంది ప్రొఫెసర్లు కు అన్ని అర్హతలు ఉన్న కక్షపూరితంగా వ్యవహరిస్తూ సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఒక ప్రొఫెసర్ సీనియర్ ప్రొఫెసర్ కావాలంటే ప్రొఫెసర్గా పదేళ్ల అనుభవం.
, పీర్రివ్యూడ్, యుజిసి కేర్ లిస్టు, కోపస్ వెబ్ ఆఫ్ సైన్స్ కనీసం పది ప్రచురణలు కలిగి ఉండాలని, అతని/ ఆమె పర్యవేక్షణలో ఇద్దరు విద్యార్థులు పీహెచ్డీ డిగ్రీ పొంది ఉండాలని, కానీ ఓయూలో కొంతమందికి మూడు, నాలుగు ఐదు ఆర్టికల్ ఉన్న సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతులు కల్పించారు.దీనిపైన ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ , AISF విద్యార్థి సంఘంగా పలుమార్లు అనేక ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీని నియమించి కమిటీ పలుమార్లు సమావేశమై రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు సమర్పించింది. కానీ ఇప్పటివరకు కమిటీ రిపోర్టును బహిర్గతపరచలేదు అక్రమాలకు పాల్పడిన ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోలేదు. అక్రమాలకు పాల్పడిన వారిలో ఉన్నత విద్యా మండలి పెద్దలు, వివిధ యూనివర్సిటీల వీసీ లు , కళాశాలల ప్రిన్సిపల్స్, విభాగ అధిపతులు, పీఠాధిపతులు కూడా ఉన్నారు. అక్రమాలకు పాల్పడి సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందిన కొంతమంది ప్రొఫెసర్లు వివిధ యూనివర్సిటీలకు వీసీలుగా దరఖాస్తు చేసుకున్నారు. కావున వెంటనే కమిటీ రిపోర్ట్ బహిర్గత పరిచి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో వారిని వీసీ లుగా నియమిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# ప్రకృతి వనం పరిశుభ్రం

- ఉత్సాహంగా 46వ వారం స్వచ్ఛ కాలనీ కార్యక్రమం

**ఆర్మూర్, విశాల భారతి**ఆర్మూర్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం 46వ వారం కాలనీ వాసులు ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు. కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు కలిసి రోడ్డు నెంబర్ 4లో ఉన్న పట్టణ ప్రకృతి వనంలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. వనంలో అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను కట్టర్ తో కత్తిరించారు. పిచ్చి మొక్కలను, వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. అంతే కాకుండా తెలియని వ్యక్తులు వాహనాలు పెదుతున్నారని.. ఈ విషయమై కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, హనుమాన్ ఆలయ కమిటి అధ్యక్షులు శివరాజ్ కుమార్ పురపాలక కమిషనర్ తో మాట్లాడారు. అందరికీ ఆహ్లాదం అందించే ఉద్యానం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ఉద్యానాన్ని సక్రమంగా నిర్వహించాలని కోరారు. తాను స్వయంగా వచ్చి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని కమిషనర్ వారికి తెలిపారు. కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీలో ఉన్న మూడు ఉద్యానాలను పరిరక్షించుకుంటామని, వాటి నిర్వహణ సక్రమంగా ఉండేలా అధికారులపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, హనుమాన్ ఆలయ కమిటి అధ్యక్షులు శివరాజ్ కుమార్, కాలనీ ఉపాధ్యక్షులు సుంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంతో విషతుల్యం..

- విచ్చలవిడిగా బిర్యానీ సెంటర్ల నిర్వహణ
- ఎవరి అనుమతులు లేకుండా.. యదేచ్ఛగా వ్యాపారాలు
- జాడలేని కల్తీ నిరోధక శాఖ అధికారులు





**వనపర్తి విశాల భారతి:** అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. కానీ అది ఒకప్పటి మాట. ప్రస్తుత ఆధునిక సమాజంలో నిర్వచనం మారి కల్తీమయంగా పిలువబడుతున్న రోజులు వచ్చాయి. కల్తీ జరుగుతుందని తెలిసినా అడ్డుకట్ట వేయడంలో అధికారులు పూర్తి విఫలమయ్యారు అని చెప్పాలి. స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని కోరుకుంటారు. అయితే పేరున్న హోటల్స్, రెస్టారెంట్స్ కు వెళ్ళినప్పుడు ఆర్డర్ చేయగానే వేడివేడిగా ఆహార పదార్థాలను వడ్డిస్తారు. కానీ అవి అప్పుడే తాజాగా వండినవేనా...? లేక ముందు రోజు మిగిలినవి ఫ్రిజ్లో ఉంచి వేడి చేసి వడ్డిస్తున్నారా..? అనే సందేహం తలెత్తుతే తనతకుతానే డైలామలో పడాల్సిందే. సరే తిని చూద్దామని సరికి ఇక బిర్యానీ హోటల్స్, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఆకర్షనీయమైన రంగులతో చికెన్ ఫ్రై, చికెన్ 65, చికెన్ పకోడీ, చికెన్ లో వెరైటీస్ లు, మటన్, ఖీమా వంటివి మాంసప్రియులుని వద్దనకుండా తినేలా చేస్తుంటారు. ఈ పరిస్థితుల్లోనే అందరు పప్పులో కాలేస్తుంటారు. ఆకలిగా ఉంది తిందామనుకునేసరికి కొన్ని హోటలలో, బిర్యానీ సెంటర్లలో అన్నంలోనే కాకుండా బిర్యానీలో కూడా బల్లి, బొద్దింక, వివిధ రకాల కీటకాలు , అపరిశుభ్రవతమైన వాతావరణంలోనే వంటలు చేస్తూ వాహనాలు బాటసారులు తిరిగే సమయంలో బహిరంగంగా బయటనే వండి అర్థాకలితో ఉన్నవారికి అన్నం వడ్డిస్తూన్న వారిపై తనిఖీలు చేయడంలో అధికారులు ఆలసత్వం ప్రదర్శిస్తున్నారు. బిర్యానీ హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఎలాంటి అనుమతులు లేకుండా ఫుడ్ సేఫ్టీ సెక్యూరిటీ అథారిటీ ఇచ్చే సర్టిఫికెట్ సైతం లేకుండానే యదేచ్ఛగా ప్రధాన రోడ్లపై అపరిశుభ్రవతమైన వాతావరణంలో వ్యాపారాలు చేస్తుండడం గమనార్హం.

**అధికంగా పెరిగిన హోటల్స్:**

జిల్లాలో హోటల్స్ కు ఎలాంటి అనుమతులు, నాణ్యత పరిమాణాలు లేకుండా హోటల్ సంస్కృతితో రోజురోజు భారీగా పెరుగుతుంది. ఉద్యోగుల నుంచి మొదలుకొని రోజువారి కూలీల వరకు వివిధ పనులపై బయటికి వెళ్ళినప్పుడు అవసరాన్ని బట్టి టిఫిన్స్, భోజనం, గరంగరం మిర్చి, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, రెస్టారెంట్ లను ఆశ్రయిస్తుంటాం. ఇందులో ఫాస్ట్ ఫుడ్ తినే వారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. రంగురంగు రసాయనాల వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బు వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన ప్రజలు పడుతున్న కల్తీ నిరోధక శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం విశేషం. విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా బిర్యానీ సెంటర్ లో కల్తీ ఆహారం పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

**కల్తీ నిరోధక శాఖ జాడ ఎక్కడ:**

జిల్లా కేంద్రంలో పాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, రెస్టారెంట్లు ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్నాయి. హోల్ సేల్ కిరాణం మర్చంట్ అండ్ అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారంపొడి, నూనెలు, ఇతర నిత్యా వసర వస్తువుల టీలో గండా సాగిస్తూ కల్తీ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టి ర్యాండమ్ నమూనాలు తీయాలి. నిత్యావసర వస్తువులు. పాలు మొదలుకుని టీ పొడి వరకు ఇలా ప్రతీ ఒక్కదానిపై నాణ్యత ప్రమాణాలు పరిశీలించడం, తనిఖీలు నిర్వహించాలి. నెలకు కనీసం 12 న మూనాలు తీసి ఎస్ఎఫ్ఎట్ (ఫుడ్ సేఫ్టీ ) ల్యాబొరేటరీకి పంపించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఇలాంటి చర్యలు ఇప్పటివరకు కనిపించిని దాఖలాలు కల్తీ నిరోధక శాఖ అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్లో 2005 2006 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమ స్నేహితులందరినీ 18 సంవత్సరాల తర్వాత కలవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. అలనాటి జ్ఞాపకాలను అందరు కలిసి నెమరు వేసుకున్నారు. పాఠశాల రోజులను మర్చిపోలేమని అభివర్ణించారు. తదనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు సన్మానాలు నిర్వహించి తాము ఈ స్థాయిలో ఉండడానికి ఉపాధ్యాయుల కృషి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, రాజేందర్, కే ఎల్ ఎన్ రావు, గంగాధర్, ఆనంద్, దేవన్న, హనుమాన్లు, గిరి, మానస, పల్లవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న ఆర్చరి కోచ్

**ఆర్మూర్,విశాల భారతి** ఆదివారం డొంకేశ్వర్ మండలంలోని తొండాకూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఖేలో ఇండియా అర్చరి కోచ్ మద్దుల మురళి కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకున్నరు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రాణి, ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారుని శ్రీనిక, శీర్షికలు పాల్గొన్నారు.

# ఎర్రమల్లయ్య కుంటను కబ్జా నుండి కాపాడాలి

- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ మండల కార్యదర్శి జీడి సోమయ్య




**పాలకుర్తి, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎర్ర మల్లయ్య కుంటను కబ్జా కోరల నుండి కాపాడాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ మండల కార్యదర్శి జీడి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పాలకుర్తి చౌరస్తాకు కిలోమీటర్ పరిధిలో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యక్రాంతానికి గురవుతోందని, కోట్ల రూపాయల విలువైన భూమి కావడంతో కొంతమంది కాంధీశీకుల భూమికి వారసులమని భూమిని కాజేయ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతేకాక పలువురు ఆధిపత్య కులానికి చెందిన వ్యక్తులు గత ప్రభుత్వాల అండ చూసుకొని భూమిని ఆక్రమించి ఇండ్ల నిర్మాణం చేపట్టారని, దీనిపై పలుమార్లు తమతో పాటు పలు ప్రజాసంఘాల బాధ్యులు స్పందించి అక్రమ నిర్మాణాలను ఆపగలిగామని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులకు ఫిర్యాదు చేసి సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ తన పోరాటాన్ని కొనసాగించిందని, ఫలితంగా అధికారులు స్పందించి నిర్మాణాలను కొంత భాగం కూల్చివేసి మిగతా నిర్మాణాలను నిలిపివేయించారని అన్నారు. అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా మళ్లీ భూ కబ్జాదారులు ఇండ్ల నిర్మాణాలను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తప్పుడు డాక్యుమెంట్లతో కుంట కట్ట భూమిపై ఇంటి నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని సంబంధిత అధికారులను కోరారు. హద్దులు నిర్ణయించే వరకు, భూమి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు గ్రామపంచాయతీ అక్రమ ఇండ్ల నిర్మాణాలను అడ్డుకోవాలని, ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇంటర్, డిగ్రీ కాలేజీలు నిర్మించాలని, లేకుంటే నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గతంలో గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు ఈ భూమి పేరు చెప్పి రాజకీయంగా లబ్ధి పొందారని, భూమిని పరిరక్షించలేదని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఈ అక్రమ నిర్మాణాలపై, కబ్జాలపై స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.



# అద్దె భవనాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు

- కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొన్ని గ్రామాలకు దూరంగా ఉంటుంది. దీంతో కనీస వైద్య అవసరాలు ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా అందుతున్నాయి. ఇందులో వైద్య సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు సేవలందిస్తున్నారు. దీర్ఘకాలిక రోగులకు నిత్యం వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నారు. అయితే వైద్య సేవలు అందిస్తున్న సబ్ సెంటర్లకు పక్కా భవనాలు లేకపోవడంతో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయ లేదు. మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**పక్కాభవనం నిర్మించాలి**

మాది కొత్తపల్లి గ్రామం.. మా సబ్ సెంటర్ అంబేద్కర్ భవనంలో కొనసాగుతోంది. అందులో మూత్రశాలలు, మరుగుదొడ్లు, కరెంట్ ఇతర సౌకర్యాలు లేవు. దీంతో గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదర్కోవాల్సి వస్తుంది. వంగర ఆరోగ్య కేంద్రం మాకు దూరం. సబ్ సెంటర్ ద్వారా మాకు వైద్యం అందుతుంది. మా గ్రామానికి సబ్ సెంటర్ పక్కా భవనాన్ని నిర్మించాలి అని కొత్తపల్లి గ్రామ వాసి తునికి రాజు ప్రభుత్వాన్ని కోరారు.






# ప్రత్యేక అధికారి కుర్చీలో ఎంపీటీసీ చింతల దాస్

**ఇందల్వాయి, విశాల భారతి** మండల కేంద్రంలో గల తిర్మన్ పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రత్యేక అధికారి కుర్చీలో ఎంపీటీసీ చింతల దాసు కూర్చున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి కుర్చీలో ఎందుకు కూర్చున్నవని మీడియా మిత్రులు ప్రశ్నించగా, అందుకు ఎంపిటిసి చింతల దాస్ నీవు విలేకరిని ఐతే ఏంటి ఏమి చేస్తావో చేసుకో అని సమాధానం ఇస్తూ అమర్యాదతో మాట్లాడారు. ఒక్క నెల పదవీకాలంలో ఉన్న తనను సస్పెండ్ చేయిస్తావా చేయించుకో నీతో ఏమైతే అది చేసుకొ అని మీడియాతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. ఎంపిటిసి దాస్ కి గ్రామ పంచాయతీ సెక్రెటరీ పలుమార్లు చెప్పిన వినిపించుకోకుండా తాను చేసేదే కరెక్ట్ అంటూ గ్రామపంచాయతీలో పెత్తనం చెలాయిస్తూ, సర్పంచ్ లేదు కాబట్టి సర్పంచ్ తర్వాత తానేనని ప్రతి ఒక్కరిని బెదిరిస్తూ గ్రామపంచాయతీ కార్మికులపై సైతం పెత్తనం చెలాయిస్తూ వారిని బెదిరించడం కూడా జరుగుతుంది. ఇటువంటి ఎంపీటీసీ పై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలందరికీ న్యాయం చేయాలని ఎంపీడీవోను ప్రజలు కోరుతున్నారు.



# బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- గౌరవ అధ్యక్షులుగా ఎలుగూరి పాండుగౌడ్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హల్ లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనముగా ఎన్నుకున్న కమిటిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన మెటీరియల్ తో భవన నిర్మాణాలు చేపట్టి యజమానుల మన్ననలు పొందాలని తెలిపారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చిన నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా ఎల్గురి పాండు గౌడ్, అధ్యక్షులుగా కాసర్ల చంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం పాటీ జానయ్య కోశాధికారిగా పాతూరి మణిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పన్నాల ఉపేందర్రెడ్డి బరిశెట్టి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా షేక్ సలీం లచ్చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు వరిపల్లి శంకర్, బిక్షపతి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

**చిగురుమామిడి, విశాల భారత** చల్లగా చూడు పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున ఆదివారం బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులు, శివసత్తుల పూనకాల మధ్య గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పోచమ్మ తల్లికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పత్తెం వీరస్వామి,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మండల ఉపాధ్యక్షుడు చిట్టెంపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తులాల కనకయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయ్యప్ప తత్వాన్ని ప్రజల్లో పెంపొందించాలి

- ఏబీపీపీ జిల్లా నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య




**మరిపెడ, విశాలభారతి:** ప్రతి ఒక్కరిలోనూ భగవంతుడు ఉన్నాడనే అయ్యప్ప తత్వాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణంలోని శ్రీరామాలయంలో ఏబిఏపి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా అయ్యప్ప అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంఘం దేశవ్యాప్తంగా ఎన్నో సమాజ హిత కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ప్రతి సంవత్సరం మండల,మకరవిలుక్కు సమయాల్లో కేరళ రాష్ట్రంలో అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తుల కోసం నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతుందని గుర్తు చేశారు. కరోనా సమయంలోనూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కరోనా ఔషధాన్ని ప్రజలకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో దైవత్వాన్ని చూడడమే అయ్యప్ప తత్వమని,అయ్యప్ప ప్రభావాన్ని పెంచేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ ఎన్నికల పరిశీలకులుగా తమిళనాడు రాష్ట్ర ఏబీఏపీ కోశాధికారి వెంకటేశన్, ఖమ్మం జిల్లా కోశాధికారి కోటేశ్వరరావు వ్యవహరించగా మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుండగాని సుందర్, కార్యదర్శిగా బందికట్ల శ్రీనివాసచారి, కోశాధికారిగా బెల్లంకొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి పుల్లంరాజు,సత్య శ్రీనివాస్, చిత్తలూరి చంద్రయ్య, మామిడాల మునేష్ గుండగాని స్టాలిన్, సంపత్, మద్దోజు నరేష్, వెంకటనారాయణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# 2006-2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయం పాఠశాలలో 20062007 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 17 సంవత్సరాల తర్వాత విద్యార్థిని, విద్యార్థులు కలుసుకున్నారు. అప్పటి పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయ బృందం ను ఆహ్వానించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. 17 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఎంతో ఆనందంగా ఒకరికొకరు కలుసుకొని ఎన్నో విషయాలు చర్చించి ఆనంద ఉత్సవాల్లో పాల్గొని ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించి అనంతరం భోజన ఏర్పాటు చేసుకొని ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం చైర్మన్ మంచికంటి రాములు, ఉపాధ్యాయులు చక్రవర్తి, సబ్బానీ గంగాధర్, మాన్సింగ్, ప్రసన్న కుమార్, నారాయణ, రామకృష్ణ,శ్రీకాంత్, నవీన్, శంకర్,శోభ, సుజాత, భాగ్యలక్ష్మి, గీత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి గుడికి మైక్ సెట్ బహూకరణ

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ఎల్లమ్మ తల్లి గుడికి బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి ఆదివారం మైక్ సౌండ్ సిస్టం అందించారు. ఈ సందర్భంగా గౌడ సంగం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, సదానందం, వెంకన్న, కర్ణాకర్, సతీష్, శివసాగర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వానిదే

- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి, విశాలభారతి:** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యతలోపం పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని రైస్ మిల్లర్లను హెచ్చరించారు. తడిసిన ధాన్యం విషయంలో రైస్ మిల్లర్లు కోతలు విధించవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు చర్యలు చేపట్టాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టారు. తడిసిన ధాన్య విషయంలో విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. వచ్చే ఆగస్టు 15 లోగా తమ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

- పట్టభద్రుల ఆశయాలు, హక్కుల కోసం పనిచేస్తాం
- వార్ వన్ సైడ్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదు




**సూర్యాపేట, విశాలభారతి:** మొదటిసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జెండా ఎగరవేస్తామని నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో శాసనమండలి పట్టపద్రుల ఎన్నికల సమావేశం లో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రజలను హింసిస్తున్న ప్రభుత్వ పాలకులపై కొట్లాడి ప్రభుత్వాన్ని గద్దరించే వరకు పోరాడిన వ్యక్తిని అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డినా వెన్ను తట్టి నిలిచారని అన్నారు. ఇప్పుడు జరిగేది మేధావుల ఎన్నిక కాబట్టి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ను రద్దు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారు. మరోపక్క అదే పార్టీకి సపోర్ట్ చేసే పార్టీ వాళ్ళు వస్తున్నారు తస్మాన్ జాగ్రత్త అలాంటి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి భారత రాజ్యాంగాన్ని, పేద ప్రజలను రక్షించే కూటమి సూర్యాపేటలో వార్ వన్ సైడ్ మాత్రమే ఉండాలని కోరారు. కెసిఆర్ మీద ప్రజల కోసం కొట్లాడితే నా కుటుంబం పైన చిత్రహింసలు గురిచేసారన్నారు. ఈరోజు అదే పరిస్థితి కెసిఆర్ కూతురుకు రాలేదా అని హెచ్చరించారు. ఇదే సూర్యాపేటలో మంత్రి రెండు డీసీఎంలలో జనాల్ని పంపించినా ఆఫీస్ పైన దాడి చేయించారు. అలాంటి వాళ్ళను శ్రీకృష్ణ జన్మభూమికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు. కెసిఆర్ ఉద్యోగులకు 317 జీవో తీసుకొచ్చి భార్యా పిల్లల్ని దూరం చేశారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ లో గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 4, ఎస్ ఎస్ సి, ఇంజనీరింగ్ కోర్సులలో అన్నిట్లో స్కాములు జరిగాయని, 30 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్డర్ కాపీ ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని తొలగించి జిపిఎస్ విధానం తీసుకొస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని తెలిపారు. పేదవాడికి కష్టం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదవాళ్ల తరపున ఉంటుందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏలు తప్పకుండా చెల్లించే విధంగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సూర్యాపేట జిల్లాలోని అన్ని ఓట్లు తీన్మార్ మల్లన్నకు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, చకిలం రాజేశ్వర రావు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, సిపిఎం నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, అంజద్ అలీ, ధరావత్ వీరన్న నాయక్, సురేష్ రావు, కాకి కృపాకర్ రెడ్డి,కేక్కిరేణి శ్రీనివాస్, దామిడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి సుందరయ్య

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందల శంకర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** చిలుపకుంట్ల గ్రామంలో పీడిత ప్రజల ప్రియతమ నేత తెలంగాణ సాయుధరైతంగా పోరాటయోధుడు సిపిఎం వ్యవస్థాపక కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం జరిపిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన వారిలో అగ్రగణ్యుడు సుందరయ్య అని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు చట్టసభల్లో ప్రజల కోసం ప్రసంగం చేసిన వారి సేవలను దేశ చరిత్రలో ఎవరూ మరువ లేనివని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య సిపియం జాతీయ కార్యదర్శిగా నిరంతరం రైతు, కూలీల హక్కుల కోసం పని చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు తొట్ల లింగయ్య, బాణాల విజయ రెడ్డి ,గునిగంటి లింగయ్య ,బాణాల శివారెడ్డి, తొట్ల శ్రీను ,ఎల్లవుల నరేష్, తొట్ల మహేష్, దాసరి వీరయ్య, తొట్ల నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

**సూర్యాపేట, విశాలభారతి:** స్వాతంత్ర సమరయోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు , దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత , నిరాడంబర నాయకుడు , అమరజీవి కామ్రేడ్.. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుండే అంటరానితనం , కుల వివక్ష , అసమానతలను సహించేవాడు కాదని కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన వారి తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరుకు కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక స్పృహ కలిగిన నాయకుడన్నారు. అసమానతలను తొలగించాలని ఆయన తనకు వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారనిఅన్నారు. వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పిల్లలను కూడా కనవద్దని నిర్ణయం తీసుకున్న గొప్ప త్యాగ దంపతులు లీల, సుందరయ్య దంపతులు అన్నారు.సుందరయ్య కార్మికులు , రైతులు , వ్యవసాయ కూలీలు , పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని ఆయన ప్రజా ప్రతినిధిగా పలు పర్యాయాలు ఎన్నికయి మొట్టమొదటి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయి కూడా అసెంబ్లీకి , పార్లమెంటుకు కూడా సైకిల్ పై వెళ్లిన గొప్ప నిరాడంబర నాయకుడని పేర్కొన్నారు.ప్రస్తుతం దేశంలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయని ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తన పరిధిలోని ప్రజల బాగోగుల కోసం పనిచేస్తూ సేవలందించాల్సిన ప్రజా ప్రతినిధులు తమ పదవులను అడ్డుపెట్టుకొని రాజకీయంగా వ్యాపారాలు చేస్తూ రాజకీయాలను పెట్టుబడి వ్యాపారంగా మారుస్తూ రాజకీయ విలువలను మంటగలుపుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజానీకం చైతన్యవంతులై సుందరయ్య గారి లాగా నిస్వార్థంగా , నిరాడంబరంగా ఉంటూ ప్రజా సేవ చేసే నాయకులకు అధికారం కట్టబెట్టాలని అప్పుడే దేశంలో అసమానతలు తొలగిపోతాయని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఏలుగూరి గోవింద్, మేకనబోయిన శేఖర్ పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు విజయవంతం

**సూర్యాపేట, విశాలభారతి:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7, 13, 17 బాల బాలికలకు నిర్వహించిన చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. చదరంగం ఆట విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. ఎంతోమంది చెస్ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చెస్ లో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం అండర్ 7 బాలికల శాన్వి కార్తీక, బాలుర విభాగంలో యజత్ రెడ్డి, అండర్ 13 లో పలుకల విభాగంలో అనంతలక్ష్మి, బాలుర విభాగంలో కమల్ తేజ్, అండర్ 17 బాలికల విభాగంలో దివ్య భవాని, బాలుర వి భాగంలో సాయి శ్రీనిత్ రావులతో పాటు ఇతర విజేతలకు బహుమతులు షిల్డు లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, లైన్స్ క్లబ్ ట్రెజరర్ బెజగం ఫని, లయన్స్ క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ ముద్ద బిక్షపతి యాదవ్, లింగారెడ్డి, వెంకట మురళి, ప్రసాద్, లోడే కవిత, కళ్యాణ్, సందీప్ తదితరులు ఉన్నారు.



# కళ్యాణ మహోత్సవ కరపత్రాలని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలోని పురాతన దేవాలయం శ్రీ బాల నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కళ్యాణ మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 22 నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయని 23 గురువారం రోజున స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, మారగోని అంజనేయులు గౌడ్, జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బిజినెస్ కరస్పాండెంట్ గా భూక్య వీరన్న

- ప్రశంసా పత్రం, మెమెంటో అందజేసిన ఐఓబీ బ్యాంకు ప్రతినిధులు




**ఇనుగుర్తి, విశాలభారతి:** ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో "ఉత్తమ బిజినెస్ కరస్పాండెంట్" అవార్డు, ప్రశంసాపత్రాన్ని ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బ్యాంక్ అసోసియేట్ భూక్య వీరన్న అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు వరంగల్ లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో జరిగిన వార్షిక ప్రణాళికా సమావేశంలో 202324 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని బ్యాంకులలో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి అవార్డులతో పాటూ ప్రశంసాపత్రాలను రీజినల్ మేనేజర్ నారాయణ ప్రసాద్ నాయక్ అందజేసినట్లు భూక్య వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలోనే ఇనుగుర్తి ఐఓబీ పరిధిలో తాను చేసిన లోన్ల రికవరీ, వివిధ రకాల లోన్ల మంజూరు విషయాలలో తాను చూపిన ప్రతిభ ఆధారంగా "బెస్ట్ బిజినెస్ కరస్పాండెంట్" గా గుర్తించారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లావాదేవీల ప్రకారంగా ఉత్తమ ప్రతిభ కనబర్చడానికి సహకరించిన ఇనుగుర్తి ఐఓబీ బ్యాంక్ మేనేజర్ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ రవీంద్ర నాయక్, బ్యాంకు సిబ్బందికి, సహకారం అందజేసిన బ్యాంకు ఖాతాదారులకు, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎంలో భారీగా చేరికలు



**సూర్యాపేట, విశాలభారతి:** రామచంద్రపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నిర్వహించారు. సభకు గ్రామ శాఖ కార్యదర్శి జలగం సత్తయ్య అధ్యక్షత వహించినారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పొదిల అంజయ్య పూలమాల వేసినారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ ఇతర పార్టీల కార్యకర్తలు సిపిఎం పార్టీలో చేరినారు. పార్టీలో చేరిన వారికి సిపిఎం మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి పార్టీ శాలువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు చెరుకు సత్యం మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ ఏనాటికైనా దేశానికి పేద ప్రజలకు సిపిఎం పార్టీ రక్షణగా ఉంటుంది అంటూ సుందరయ్య త్యాగ చరిత్రను వివరించారు. ఇతర పార్టీల నుండి చేరిన కార్యకర్తలు జడ వెంకన్న, చెరుకు శ్రీరాములు, చెరుకు రాములు, చెరుకు లక్ష్మయ్య, బత్తిని వెంకన్న, చెవు గాని పుల్లయ్య తదితరులు ఉన్నారు.



# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదుల, బండారి నరసింహ విచ్చేసి పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుదరయ్య అమర జీవి అని భౌతికంగా మన ముందు లేకున్నా పేద వర్గాల కోసం జీవితాంతం ఉన్నటువంటి భూమిని పంచారు. కార్మికులు రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల మీదసమరశీల పోరాటాలు నిర్వహించి దేశవ్యాప్తంగా అనేక శాఖల నిర్మాణం చేశారు. మొదటి భారతదేశ కార్యదర్శిగా పనిచేశారు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎంపీగా సైకిల్ పై ఫైలు కట్టుకొని పార్లమెంట్ కు వెళ్లారు. అటువంటి మహాత్ముడు తన స్వగ్రామంలో వ్యవసాయ కూలీలకు సరైన కూలీ ఇవ్వాలని తన సొంత ఇంటి నుండే పోరాటం నిర్వహించి సొంత గ్రామంలో సంఘం పెట్టి ఈరోజు దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసినటువంటి ఘనత సుందరయ్యకి దక్కుతుందని వారు అన్నారు.



# బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలో అలుగునురు గ్రామానికి చెందిన మల్లెబోయిన కాటమయ్య గేదె,దిండిగాళ్ళ లింగరాజు మూడు గేదె కరెంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జెన్నరెడ్డి వివేక్ రెడ్డి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, భురెడ్డి సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పుల పాపయ్య, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న,ఇరుగు కిరణ్,అనంతుల శ్రీను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య అలుగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇటికాల కుశల, గుండగాని సైదులు,బంటు గణేష్, కోల శివ, గోరంట్ల శ్రీను,కోల నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రఘు ఎన్నిక



**భద్రాచలం, విశాలభారతి:** నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్స్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో మీనాక్షి ఫంక్షన్ హాల్లో సంస్థ ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ సంస్థ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్, కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్,రెండు రాష్ట్రాల ఇంచార్జి గురుజీ సింగపూర్ శ్రీను,సెక్రెటరీ కుమ్మరి సంపత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతకట్ల రవి, మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై దాడి.. నలుగురిపై కేసు నమోదు




**దేవరుప్పుల, విశాలభారతి:** యువకుడిపై దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు దేవరుప్పుల మండల ఎస్సై చెన్న కేశవులు తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం దేవరుప్పుల మండలం,ధర్మాపురం గ్రామానికి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తి శనివారం సాయంత్రం దేవరుప్పుల మండల కేంద్రంలోని వైన్ షాపు సమీపంలో యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన చింతల ప్రవీణ్, దావెల్లి దీలిప్, విజయ్, ఫణిందర్ లతో మాటామాటా పెరిగి ఘర్షణ నెలకొందని,అక్కడితో ఆగకుండా ఇబ్రహీం ఆ నలుగురు వ్యక్తులు ఇబ్రహీంను వెంబడించి దేవరుప్పులకు వెళ్ళే రహదారి ప్రక్కన ఇబ్రహీంను విచక్షణ రహితంగా దాడి చేశారని,ఆ నలుగురిని స్థానికులు మందలించి అంబులెన్స్ లో ఇబ్రహీంను జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించి పోలీసులకు సమాచారం ఇచ్చారని, సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి నలుగురిని స్థానిక స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
8
సోమవారం,
20.05.2024
హైదరాబాద్



# కల్లుగీత కార్మికుడికి ఆర్థికసాయం

**చిట్యాల, విశాలభారతి:** ఏపూరు గ్రామంలో ఆదివారం రోజున బూరుగు సత్యనారాయణ గౌడ్ తాటి చెట్టు పై నుండి జారీ పడి తీవ్రంగా గాయపడి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు, బీజేపీ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర మాజీ సభ్యులు చికిలంమెట్ల అశోక్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# మెదక్ లో భారీ మెజార్టీతో గెలిచేది మనమే

- కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుగొమ్మలు
- స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధం కండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ పార్లమెంటులో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి కృతజ్ఞతా సభ, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఎన్నికలోనూ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లోను పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయ కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. భారీ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సిద్ధం కావాలని సూచించారు. గత పదేళ్లలో ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేసామని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయనన్ని పనులు పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధిని చూసి ఓటును అడగాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎంపీపీలు దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ రెడ్డి, పుష్పా నగేష్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సోమిరెడ్డి, దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సాయిధ రైతాంగ పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య

**చిట్యాల, విశాలభారతి:** పీడిత ప్రజల విముక్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి కా. పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ పాయుడని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వీరారెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం జరిపిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన వారిలో అగ్రగణ్యుడు సుందరయ్య అని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు వంటి చట్ట సభల్లో ప్రజల కోసం ప్రసంగం చేసిన వారి సేవలను దేశ చరిత్రలో ఎవరూ మరువలేనివని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య సిపియం జాతీయ కార్యదర్శి గా నిరంతరం రైతు, కూలీల హక్కుల కోసం పని చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,మండల నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహా, జోగు లక్ష్మయ్య, చంద్రమౌళి , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాకపోకలకి శాపంగా మారుతున్న గార్ల బ్రిడ్జి

- రాంపురం వద్ద పాకాల హైలైవర్ బ్రిడ్జి నిర్మించాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

**గార్ల, విశాలభారతి:** గత దశాబ్ద కాలం పైగా గార్ల మండలం రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామ ప్రజలకు, విద్యార్థులకు మండల కేంద్రానికి రావడానికి రాకపోకలు సౌకర్యాలు లేక హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక పర్యాలు ఆందోళన చేసిన స్థానిక అధికారులను విన్నవించి మంత్రులకు ఎమ్మెల్యే లకు వినతి పత్రం అందజేసిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. అదిగో చేస్తామని మాటలే పరిమితం అయింది కానీ అభివృద్ధి మాత్రం శూన్యం. ఇప్పటికీ నిర్లక్ష్య మూలంగా విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లలేక రైల్వే పట్టాల మీద నడుచుకుంటూ విద్యని అభ్యసిస్తున్నా పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రజలకు వైద్యం అందక వృద్ధులకు రాకపోకలకు ఇబ్బంది అయి ప్రమాదవశాత్తు రైలు ప్రమాదం వర్షాకాలంలో కాలుజారి పడటంతో వందలాదిమంది ప్రజల విద్యార్థుల ప్రాణాలు కోల్పోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మద్దివంచ, రాంపురం మీదుగా గార్ల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పిడిఎస్యు ఆధ్వర్యంలో పాకాల హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని పాదయాత్ర చేసిన కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించాలని వర్షాకాలం సీజన్ లో ఆరు నెలలు రాకపోకలు బంద్ అవుతాయని అందువల్ల విద్యార్థులు విద్యా దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాంపురం మద్దివంచ కొత్త తండాతో సహా 10 గ్రామాలకు చెందిన వేలమంది వ్యయప్రయాసలకు ఓర్చి బయ్యారం డోర్నకల్ మీదుగా ప్రయాణం చేయాలంటే 25 కిలోమీటర్ల దూరం వస్తుందని రైల్వే బ్రిడ్జిపై రావాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ విధంగా అనేక మంది మృత్యువాత పడ్డారని జిల్లాలో ఉన్న గత మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియ ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని బ్రిడ్జి మంజూరు అయిందని ఉత్సవాలు జరిపారని అయినా నేటికీ కలగానే మిగిలిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హై లెవెల్ బ్రిడ్జిని తాత్సారం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని కోరారు.



# పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

- సిపిఎం నేత నందిపాటి వెంకన్న

**మరిపెడ, విశాలభారతి:** పీడిత ప్రజల ఆశాజ్యోతి, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్ధంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఆదర్శవంతులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నేత నందిపాటి వెంకన్న అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలో అబ్బాయి పాలెం, గుండె పూడి, ఎల్లంపేట, తాళ్ల ఉకల్ , మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు కేంద్రాలలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సిపిఎం మండల కమిటీ నాయకులు నందిపాటి వెంకన్న పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా అలగాను పాడులో ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడత ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోశారని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు సన్నా, చిన్నకారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. దున్నేవాడికి భూమి దక్కాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని తన సైకిల్ పై దరఖాస్తులన్నీ మూటగట్టుకొని పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభలలో ప్రభుత్వంతో పోరాడి పలుజీవోలు సాధించారని తెలిపారు. పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన తన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజానికి సేవలు అందించిన గొప్ప ఆదర్శ ప్రాయుడు సుందరయ్య అన్నారు. సుందర రామ్ రెడ్డి గా ఉన్న ఆయన భాగానికి వచ్చిన 100 ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంచిపెట్టి సుందరయ్య అందరయ్యగా మారాడన్నారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులతో వీర తెలంగాణ పోరాటంలో పనిచేశారన్నారు. కుళ్ళిపోయిన నేటి రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని సుందరయ్య కోరుకున్నారని, సుందరయ్యకు దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను కూడగట్టుకున్న నాయకుడు అన్నారు. దళితుల ఇళ్లల్లో ఉంటూ వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసి వారి హక్కుల కోసం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు బండా వీరస్వామి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక చిన్న ఉపేందర్, రాజు, సిపిఎం సిఐటియు ఎర్ర వెంకన్న, కామిడ్ల వెంకన్న, జినక రామ్మూర్తి తదితరులు ఉన్నారు.



# ఘనంగా హనుమాన్ సంకీర్తన

**దేవరప్పుల, విశాలభారతి:** సింగరాజుపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమాన్ భక్తులు 41 రోజులు దీక్ష చేపట్టి నగర సంకీర్తనను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి రోజు మాలాధారణ ధరించిన హనుమాన్ భక్తులు భక్తిశ్రద్ధలతో దీక్షలో ఉండి పూజలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు హనుమాన్ గుడి నుండి ప్రధాన రహదారి మీదుగా నగర సంకీర్తన, గ్రామంలోని ప్రతి వీధి వీధికి తిరిగి భక్తిశ్రద్ధలతో భజనలతో శుభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని, ఆ స్వామి కృపతో అందరూ బాగుండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ. విష్ణు, జటంగి. చిన్న వీరయ్య, పరశురాములు, వినయ్,వడ్లకొండ రాజు, పడకంటి. బ్రహ్మాచారి, బిక్షపతి, జోగు. అర్జున్, వైస్ ఎంపీపీ కత్తుల. విజయ్ కుమార్ రెడ్డి, చింతకింది. మహేష్, గర్దాస్. రాములు, నోముల. చిన్న వీరన్న, రచ్చ. చందు, జోగు. ఆదర్శ్, సొప్పరి. వీరేష్, మధు, శేఖర్, నరేందర్, నరసింహ, కనకరాజు, మరియు గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అనంతగిరి, విశాలభారతి:** మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువుకున్న తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని జీవితంలో ఏమి నేర్చుకోకూడదో ఏమి నేర్చుకోవాలో అనేది పాఠాలు చెప్పిన గురువులు మాకు అన్ని ప్రేమ, ఆప్యాయతతో మంచి మార్గంలో నడవడానికి మంచి భవిష్యత్తు ఎంచుకోవటానికి మా గురువులు మాకెన్నో నేర్పారని మరువలేని క్షణాలు మరుపురాని జ్ఞాపకాలు ఎన్నో ఈ కార్యక్రమంలో మేము గురువుల మధ్య పంచుకోవడం మాకు చాలా ఆనందకరంగా ఉందని 2006 తో మొదలై 2010 వరకు చదివిన విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల గురువులు, శ్రీను , హరికృష్ణ, వేణు, గౌస్, నరసింహారావు, కోటేశ్వరరావు, రేణుక, విజయ్, హుస్సేన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను మూసి వేస్తున్న వ్యాపారస్తులు

- అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారు



**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలో ఆనాడు రోడ్లు విస్తరణ చేసి కాలినడకన పోయే బాటసారులకు ప్రత్యేకించి నడిచేందుకు వీలుగా ఫుట్ పాత్ ఏర్పాటు చేసి నడిచేందుకు సౌకర్యవంతంగా చేస్తే ఆ ఫుట్పాతులపైన కొందరు బడ్డీలను ఏర్పాటు చేసుకొని రాత్రికి రాత్రి రోడ్లకు ఇరువైపులా బడ్డీలను నెలకొల్పి షాపులను పెట్టుకొని కొట్లను ఏర్పాటు చేసుకొని కొంత స్థలాన్ని ఆక్రమించుకొని బిర్యాని సెంటర్లు టిఫిన్ సెంటర్లు పెద్ద పెద్ద షాపులను తలపించే విధంగా పండ్ల వ్యాపారాలు యదేచ్ఛగా నడిపిస్తున్నారు దీనికి కరెంటు మీటర్ల పర్మిషన్లు ఇవ్వడం ఆశ్చర్యకరం ఇంటికి మీటర్ ఇవ్వని కరెంటు అధికారులు రోడ్డు పక్కన ఉన్న షాపులకు మీటర్ల పర్మిషన్ ఎందుకు ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కమిషన్లు తీసుకొని మీటర్లు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు కూడా రోడ్డు పక్కన పర్మిషన్ ఎలా ఇస్తారని ప్రభుత్వ స్థలాలను ఎవరికిబడితే వారికి అనుమతులు ఇవ్వడం పరిపాటిగా మారిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ ఫుట్పాతుల పైన వ్యాపారాల వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఫుట్పాత్ స్థలాలు కొందరు ఆక్రమించి వేల రూపాయలకు మరొకరికి అద్దెకు ఇవ్వటం కూడా జరుగుతుండగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది అధికారుల నిర్లక్ష్యమా లేదా రాజకీయ నాయకుల దౌర్జన్యమా అనేది తేలాల్సి ఉంది భద్రాచలం పట్టణం మొత్తం కూడా పాత్రులను ఆక్రమించి రోడ్లపైకి వ్యాపారాలు నడిపించడం పట్ల భద్రాచలం ట్రాఫిక్ అంతరాయం పెరిగిపోవటం ప్రజల్లో అసహనం నెలకొంటుంది ప్రభుత్వ ఫుట్పాతులను స్థలాలను ఆక్రమించి యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తూ తీవ్ర అంతరానికి గురి చేస్తున్న వాటిని తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు కరెంటు అధికారులు ఫుట్పాత్ల వ్యాపారాలకు కరెంట్ పర్మిషన్లు ఎలా ఇచ్చారని వివరణ ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు పంచాయతీ అధికారులు ఉన్నతాధికారులు పాతుల వ్యాపారాలను తక్షణమే తొలగించాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.



# కన్నెబోయిన జానమ్మకు విప్లవ జోహార్లు

- బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు

**బయ్యారం విశాలభారతి:** వెంకట్రాంపురంలో కామ్రేడ్ కన్నెబోయిన జానమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఉదయం ఐదు గంటల ప్రాంతంలో తుది శ్వాస వదలడం జరిగింది. ఆమె మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ కామ్రేడ్ జానమ్మ భౌతికకాయంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, రామచంద్రుల మురళి, గ్రామ కమిటీ సభ్యులు పూలమాలవేసి విప్లవ నివాళులర్పించారు. కామ్రేడ్ జానమ్మ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ దొరన్న కుటుంబంతో విడదీయరానీ బంధంగా ఉంటూ కామ్రేడ్ దొరన్న అజ్ఞాత దళాల్లోకి వెళ్ళినతొలిరోజుల్లో కామ్రేడ్ దొరన్నను పట్టించమని తన భార్యను కుటుంబాన్ని ప్రభుత్వం పోలీసులు తీవ్ర నిర్బంధాలకు గురిచేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్న తరుణంలో దొరన్న కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించి అన్నివేళలా సహాయ సహకారాలను అందిస్తూ తమ ఇంట్లో దాచుకున్న స్నేహశీలి ధైర్యవంతురాలు కామ్రేడ్ జానమ్మ పోలీసులతో లాటి దెబ్బలు తిని కూడా ఆ కుటుంబానికి పార్టీకి షెల్టర్ ఇస్తూ విప్లవద్యమానికి తన శక్తి మేరకు సహకరించిన గొప్ప వ్యక్తి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ జానమ్మ రహస్య పార్టీకి అందించిన సహాయ సహకారాలు పార్టీ మర్చిపోలేనివని కొనియాడారు. పార్టీ తరపున కామ్రేడ్ దొరన్న కుటుంబం తరపున మరొక్కసారి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నందగిరి సత్యం, బొల్లం సమక్క, వల్లాల బిక్షం, కమటం వీరయ్య, కొండ సాయమ్మ, దిడ్డి చంద్రయ్య, రావుల వెంకటమ్మ, దిద్ది లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్లు రావడంలేదని గ్రామస్తుల ఆందోళన

- కార్యదర్శి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు



**మరిపెడ, విశాలభారతి:** బురహాన్ పురం గ్రామంలో నెలరోజుల నుండి కార్యదర్శి కనిపించడం లేదు. ఊర్లో ఉన్న మంచి నీళ్ల బావిలో చెప్పులు, డబ్బాలు చెత్తాచెదారం పేరుకుపోయాయినా కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడం లేదు. కార్యదర్శి కనీసం బ్లీచింగ్ కూడా వేయమని చెప్పడం లేదు అసలు కార్యదర్శి ఊర్లోకి రాక నెల రోజులవుతుంది ఎవరైనా గ్రామస్తులు మాకు నీళ్లు రావడం లేదు బావిలో బ్లీచింగ్ వేసి క్లీన్ చేయండి, అంటే మీరు ఇంటి పన్ను కట్టారా అని భయపెడుతున్న కార్యదర్శి ఏ సమస్య ఉన్న కార్యదర్శిని అడుగుదామని వెళితే మీరు ఇంటి పన్ను కట్టారా నీటి పన్ను కట్టారా కడితేనే నా దగ్గర రండి లేకపోతే నా దగ్గరికి అవసరం లేదు అని చెప్తున్నా కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సైతం కార్యదర్శికి వంతపాడుతున్నారు. అధికారులు స్పందించి మాకు నీళ్లు వచ్చే విధంగా చేయగలరు భావిని శుభ్రం చేసి మంచినీరు మా గ్రామానికి అందించగలరు బావిలో బ్లీచింగ్ వేసి శుభ్రం చేయించగలరని గ్రామస్తులు వేడుకుంటున్నారు. గ్రామస్తులు జాగటి శ్రీనివాస్, గడ్డం జోగి రెడ్డి ,కోట రమేష్ రెడ్డి, దొడ్డ జనార్దన్ రెడ్డి, మర్రి బిక్షం, సోమిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**మహబూబాబాద్,విశాలభారతి:** వరంగల్ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలికి ఎన్నికలు మే 27 న ఉన్నందున అట్టి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ తేదీ 20.05.2024 నుండి 24.05.2024 వరకు ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ఉంటుందని, జిల్లాలో వరంగల్ఖమ్మంనల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ పేర్కొన్నారు.



# 'భారతీయుడు 2'... ముంబై స్టార్ స్పోర్ట్స్‌లో ప్రమోషన్స్ షురూ

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు ' భారతీయుడు 2' రూపొందుతోన్న సంగతి తెలిసిందే . భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు 2ను విజువల్ వండర్‌గా ఆవిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్ హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వటానికి రెడీ అయ్యారు. ఈ సినిమా శరవేగంగా రూపొందుతోంది. జూలై సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. లేటెస్ట్‌గా ముంబైలోని స్టార్ స్పోర్ట్స్ ఛానల్ లో 'భారతీయుడు 2' ప్రమోషన్స్ ను వినూత్నంగా ప్రారంభించటం విశేషం. అలాగే జూన్ 1న చెన్నైలో ఈ మూవీ ఆడియో వేడుకల ప్రముఖుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. మన దేశాన్ని అవినీతి క్యాన్సర్‌లా పట్టి పీడిస్తోంది. దీన్ని రూపుమాపటానికి సేనాపతి ఈ సీక్వెల్‌లో ఏం చేశారనేది అందరిలో ఆసక్తిని పెంచుతోంది.



# 22న 'కల్కి 2898 AD' రివిల్ కానున్న 5వ సూపర్‌స్టార్

మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 AD' చుట్టూవున్న ఎక్సయిట్మెంట్ ప్రపంచవ్యాప్తంగా సినీ ఔత్సాహికులలో నెక్స్ట్ లెవల్ కు చేరుకుంది. మే 22, 2024న ఐదవ సూపర్‌స్టార్, భైరవ ప్రాణ స్నేహితుడైన బుజ్జి ని రివల్ చేయనున్నారనే ఎనౌన్స్మెంట్ తో ఎక్సయిట్మెంట్ అవధులు లేని ఆనందాన్ని తాకింది. 'ఫ్రమ్ స్క్రాచ్ EP4: బిల్డింగ్ ఎ సూపర్‌స్టార్' అనే పేరుతో బిహైండ్ ది స్క్రీన్ గ్లింప్స్ తో, జూన్ 2020లో దర్శకుడు నాగ్ అశ్విన్ గొప్ప విజన్ తో ప్రారంభించినప్పటి నుంచి "సూపర్‌హీరో", "భైరవ'గా ప్రజెంట్ చేసిన వీడియోతో క్రియేటర్‌లు ప్రేక్షులుని అద్భుతమైన ప్రయాణంలో తీసుకెళ్తారు. 'బెస్ట్ ఫ్రెండ్," "బెస్ట్ కంపానియన్" బుజ్జి నెటిజన్లను గెస్సింగ్ లో వుంచడంతో పాటు 5వ సూపర్‌స్టార్ గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. 2 నిమిషాల 22 సెకన్ల వీడియో గ్యారేజ్ సెట్టింగ్‌లో ప్రభాస్‌తో ఒక మిస్టీరియస్ ఎన్‌కౌంటర్‌తో సహా టీసింగ్ గ్లింప్స్ ని అందిస్తూ, మే 22న బుజ్జి గ్రాండ్ డెబ్యు కోసం ఆసక్తిని పెంచుతుంది. ఇటీవల కల్కి 2898 AD నుంచి విడుదలైన అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్ర ప్రేక్షకులని మంత్రుముగ్ధులని చేసింది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషలలో రివిల్ టీజర్, ట్రూ పాన్-ఇండియన్ టీజర్‌గా సెలబ్రేట్ చేసుకుంది.




# 'దేవర' నుంచి 'ఫియర్ సాంగ్' విడుదల

మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. ప్రపంచస్థాయిలో బజ్ క్రియేట్ చేస్తున్న సినిమా ఇది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో మెప్పించనున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతోంది దేవర. ఫస్ట్ పార్టు షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంలో చిత్రాన్ని అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'దేవర' చిత్రం నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఫియర్ సాంగ్' అంటూ రిలీజైన ఈ పాటను సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి రాశారు. పాటలో లైన్స్ ఎన్టీఆర్ పోషించిన పవర్‌ఫుల్ పాత్రలోని గర్జనను తెలియజేస్తున్నాయి. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యం వహించటమే కాకుండా పాటను అద్భుతంగా పాడారు. దేవరలార్డ్ ఆఫ్ ఫియర్‌గా పాట నెక్స్ట్ లెవల్ ఎలివేషన్ ఇస్తోంది. అలాగే పాటలోని ఎన్టీఆర్ గ్లింప్స్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు మంచి కిక్‌ను ఇస్తున్నాయి. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంలో భాషల్లోనూ ఈ పాట విడుదలవగా అన్నీ లాంగ్వేజెస్‌లో పాట వినటానికి అద్భుతంగా ఉంది. అనిరుద్ రవిచందర్ తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లో పాటను పాడారు. కన్నడ, మలయాళ భాషల్లో సంతోష్ వెంకీ పాటను ఆలపించారు. తారక్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన దేవర ఫియర్ సాంగ్ మంచి ట్రీట్‌లా అందరినీ అలరిస్తోంది. పాటలోని నిర్మాణ విలువలు, గ్రిప్పింగ్ విజువల్స్, ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజన్స్ సినిమాపై ఉన్న అంచనాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి.

# పిచ్చెక్కించే లేడీ విలన్



ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు నాగిని సీరియల్ ద్వారా సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ మౌనీ రాయ్. సుదీర్ఘ కాలంగా హిందీ ప్రేక్షకులను అలరిస్తున్న మౌనీ రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా నటించి సర్ ప్రైజ్ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అలరించింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా కూడా అందాల ఆరబోత విషయంలో మౌనీ రాయ్ ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈ మధ్య కాలంలో ఈమె సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు కుర్రకారుకు కూడా పిచ్చెక్కించే విధంగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి బ్లాక్ డ్రెస్ లో అందాల నడుము నాభి ని చూపిస్తూ క్లీ వేజ్ షో తో పిచ్చెక్కించే విధంగా ఉన్న ఈమె అందంకు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. అసలు ఈమె అందుకు హీరోయిన్ స్థాయి ఆఫర్లు రావాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తే ఈమె అందంను సద్వినియోగం చేసుకోవడంలో మేకర్స్ విఫలం అంటూ మరి కొందరు అంటున్నారు. మొత్తానికి తాజా ఫోటోలు చూసి పిచ్చెక్కి పోతుంది అంటూ కుర్రకారు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న మౌనీ రాయ్ ముందు ముందు మరింతగా వెండి తెర మరియు ఓటీటీ స్క్రీన్ పై రెచ్చిపోవడం ఖాయం అని కూడా టాక్ వినిపిస్తుంది.



# ఎప్పటికైనా శ్రీదేవి రేంజ్‌కు వెళ్లాలి: నేహ

మెహబూబా' అంటూ తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 'డీజే టిల్లు' లవర్‌గా యువత గుండెల్లో చోటు దక్కించుకుంది నేహా శెట్టి. టిల్లు బతుకును బర్బాత్ చేసిన రాధికగా మరోమారు 'టిల్లు స్క్వేర్'లో గెస్ట్ రోల్‌లో తళుక్కుమన్నది. త్వరలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో కలిసి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నది ఈ కన్నడ కుట్టి. పొట్టి డ్రెస్సుల్లో అందాలు ఆరబోస్తేనేమి, నిండైన దుస్తులతో గుండెల్లో దూరితేనేమి.. టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నది. ఓ వైపు గ్లామర్ డోస్ పెంచేసి, రొమాన్స్‌తో మత్తెక్కించేస్తూనే మరోవైపు లంగావోణీలో అచ్చతెలుగు ఆడపిల్లను మరిపిస్తున్న ఈ బ్యూటీ చెప్పిన కబుర్లు... నటిగా ప్రేక్షకులను మెప్పించే పాత్రలే చేయాలనుకుంటా. కథ నచ్చితేనే ఒప్పకొంటాను. కథకు సరిపోయేలా నటించడానికి వంద శాతం కృషి చేస్తాను. నా పాత్ర ప్రాధాన్యం, కథ మాత్రమే నాకు ముఖ్యం. మిగతా విషయాలేవీ పట్టించుకోను. ఒకసారి కథ ఓకే చేస్తే స్క్రిప్ట్‌కు అనుగుణంగా నన్ను నేను మలుచుకుంటా. చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే ఇష్టం. నాలుగో తరగతి నుంచే ప్రకటనల్లో నటించడం మొదలుపెట్టా. కాలేజీలో చదువుకుంటూనే మోడలింగ్ చేసేదాన్ని. 'మిస్ మంగుళూరు-2014' కిరీటాన్ని దక్కించుకున్నా. ఆ తర్వాత ఏడాదే 'మిస్ సౌత్ ఇండియా' మొదటి రన్నరప్‌గా నిలిచా. వెంటనే 'ముంగారు మలే-2' కన్నడ సినిమాలో అవకాశం వచ్చింది. 'మెహబూబా'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టా. ఒక సినిమా హిట్ కాగానే పొంగిపోను. అలాగే ఫ్లాప్ అయితే కుంగిపోను. నన్ను నేను నమ్ముతాను. ఇది ఒక ప్రయాణం. దీంట్లో అనేక ఎత్తుపల్లాలు ఉంటాయి. వాటిని దాటుకుంటూ ముందుకు సాగాలి. డీజే టిల్లు కంటే ముందు చేసిన సినిమాలు అనుకున్నంత ఆడకపోయినా నటిగా నాకొక గుర్తింపునిచ్చాయి. రాధికగా ప్రేక్షకులను మెప్పించేందుకు ఆ సినిమాల్లోని పాత్రలు పునాదిగా మారాయి. వయసుకు తగినట్లు ఫ్యాషన్ ఫాలో అవుతా. కాలేజీ రోజుల్లో బొట్టు, పెద్ద పెద్ద చెవి కమ్మలు, కుర్తీ, చుడీదార్లే నా ప్రధాన అలంకరణ. ఆ రోజుల్లో మోడ్రన్‌గా కన్నా సంప్రదాయబద్ధంగా కనిపించేందుకే ఎక్కువ ఇష్టపడేదాన్ని. ప్రస్తుతం చీరలే నా మొదటి చాయిస్. నాకు పాజిటివ్ నేచర్ ఎక్కువ. ఏది జరిగినా మన మంచికే అనుకుంటాను. డీజే టిల్లు తర్వాత నా కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. చాలా అవకాశాలు వచ్చాయి. అయినప్పటికీ ఆచితూచి కథలను ఎంచుకుంటున్నా. 'బెదురులంక', 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేటికవే భిన్నమైన నేపథ్యంతో రూపొందిన సినిమాలు.



# రాజు యాదవ్ అందరినీ అలరిస్తుంది

## : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. తాజాగా గెటప్ శ్రీను, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిని కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంచుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. ''గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్ లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్ళముందు కనబడతాడు. ఈ తరం కామెడీ నటుల్లో నాకు ఇష్టమైన నటుడు గెటప్ శ్రీను. ఇప్పుడు తను హీరోగా వస్తున్న సినిమా రాజు యాదవ్. ట్రైలర్ చూశాను. చాలా బావుంది. కొత్తదనం కనిపించింది. శ్రీను చూపించిన అభినయం మనల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, వినోదం పంచుతుంది. శ్రీనుని చూస్తుంటే నాకు గతంలో కామెడీ హీరో చలం గారు గుర్తుకువస్తారు. చలం గారిని ఆంధ్ర దిలీప్ కుమార్ అని పిలిచేవారు. మన గెటప్ శ్రీను కూడా నాకు అలానే అనిపిస్తారు. గెటప్ శ్రీను ప్రతిభకు హద్దులు లేవని అనిపిస్తుంటుంది. మే 24న విడుదలయ్యే రాజు యాదవ్ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్ననలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. శ్రీను ఆల్ ది వెరీ బెస్ట్'అని తెలియజేశారు మెగాస్టార్ చిరంజీవి.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.